Published from Kakinada
RNI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను
లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న
ప్రజాభూమి దినపత్రికకు
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం,
కోనసీమ జిల్లాల బ్యూరో ఇంఛార్జ్ లు పెద్దాపురం ,తుని,
ప్రత్తిపాడు,అనపర్తి,కొవ్వూరు,గోపాలపురం,నిడదవోలు,
రాజానగరం,కొత్తపేట,,కొత్తపేట, పి గన్నవరం,
ముమ్మిడివరం,రాజోలు నియోజకవర్గాలకు
నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.
చీఫ్ ఎడిటర్
95021 16677

కాకినాడ KAKINADA
సంపుటి:01 | సంచిక:174 | శుక్రవారం | జులై 25, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.174 | Friday | 25 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. మరో రెండు రోజులు వర్షాలు



### -24 గంటల్లో మరింత బలపడనున్న అల్పపీడనం
### - ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు
### - కోస్తాంధ్రలో మోస్తరు వర్షాలు కురిసే ఆస్కారం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాబోయే 24 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. వచ్చే 48 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ వైపు కదిలే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, కోస్తాంధ్రలో మోస్తరు వర్షాలు కురిసే ఆస్కారం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అమరావతి వాతావరణ విభాగం హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

మిగతా 2లో..

# ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి కేబినెట్ ఆమోదం



### -సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
### - పలు నిర్ణయాలకు మంత్రిమండలి ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడుల కోసం నిబంధనలు సడలిద్దామని ముఖ్యమంత్రి మంత్రులకు తెలిపారు. అమాత్యులు తమ ప్రాంతాల్లో పెట్టుబడుల ఆకర్షణకు చొరవ చూపాలని ఆయన సూచించారు. రాయలసీమలో తయారీ రంగంలో ఎక్కువ పెట్టుబడులకు అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ ద్వారా సీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వివరించారు. అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ విషయంపై సీఎం స్పందిస్తూ నిబంధనలు అతిక్రమించవారికి అవకాశాలు ఇవ్వడం సరికాదని స్పష్టం చేశారు.మంత్రిమండలి భేటీలో నాలా ఫీజు అంశంపై చర్చించారు. రెవెన్యూతో పాటు పంచాయతీ శాఖ అంశాలు నాలాతో ముడిపడి ఉన్నాయి. దీంతో వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై మరోసారి చర్చించాలని నిర్ణయించారు. మొత్తం 50కి పైగా అజెండా అంశాలతో కేబినెట్ భేటీ సాగింది. తిరుపతి తొక్కిసలాటపై విశ్రాంత న్యాయమూర్తి నివేదిక ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు డీఎస్పీ, గోసంరక్షణాధికారిని విచారణ కమిటీ బాధ్యుల్ని చేసింది. ఈ నివేదిక ఆధారంగా వారిపై క్రిమినల్ చర్యలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

అదేవిధంగా విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు అంశంపై కేబినెట్‌లో చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రో రైలు ముందుకు తీసుకెళ్లాలని మంత్రిమండలి అభిప్రాయపడింది. అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ అంశంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. పదేపదే ఇలా నిబంధనలు అతిక్రమించవారికి అవకాశాలు ఇస్తే ఎలా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దీనిపై స్పందించిన మంత్రులు ఇకపై కఠినంగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అంశంపై మరింత లోతుగా విశ్లేషించాలని నిర్ణయించారు. కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ నిలిచేలా పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రిమండలి

మిగతా 2లో..

## రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం

2

మరో రూ.500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు
రోడ్ల స్థితిగతులు-తీసుకోవాల్సిన చర్యలపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక
వాహనాల రద్దీ తెలిసేలా ప్రతీ 50 కి.మీ.కు సీసీ కెమేరా ఏర్పాటు
రహదారులు భవనాల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

## హిమాచల్ ప్రదేశ్‌లో బస్సు ప్రమాదం .. ఏడుగురు మృతి



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ బస్సు ప్రమాదానికి గురైంది. ఈఘటనలో ఏడుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. గురువారం ఉదయం మండి జిల్లాకు 60 కి.మీ దూరంలోని సర్కాఘాట్‌లోని మాసెరాన్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. భారీ వర్షాల కారణంగా రహదారిపై పెద్ద గుంత ఏర్పడిందని, దీంతో బస్సు రహదారి నుండి పక్కకు పడిపోయిందని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక యంత్రాంగం అప్రమత్తమైందని, గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చినట్లు తెలిపారు. ప్రమాద ఘటనలో ఏడుగురు మరణించగా, 25 మంది వరకు గాయపడినట్లు రాష్ట్ర సిఎం ప్రధాన మీడియా సలహాదారు తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

## కూలిపోయిన రష్యా ప్యాసింజర్ విమానం .. 49మంది మృతి



మాస్కో : రష్యా ప్యాసింజర్ విమానం కుప్పకూలింది. 49 మంది మరణించగా, మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు అధికారులు తెలిపా రు. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు భావించారు. అయితే కొన్ని నిమిషాల తర్వాత సహాయక హెలికాప్టర్ తూర్పు అమూర్ ప్రాంతంలో మంటల్లో దగ్ధమౌతున్న విమాన ప్రధాన భాగం శకలాలను గుర్తించినట్లు అత్యవసర అధికారి ఒకరు తెలిపారు. అంగారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎఎన్-24 విమానం గురువారం ఉదయం అమూర్ ప్రాంతంలోని బ్లాగోవెష్‌చెన్స్క నుండి చైనా సరిహద్దులోని టిండా పట్టణానికి వెళుతోంది. విమానంలో 43మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నట్లు సమాచారం. గమ్య స్థానికి దగ్గర్లో ఉండగా ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. విమాన ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పేర్కొంది. విజిబిలిటీ (దృశ్యమాన్యత) తక్కువగా ఉన్నప్పటికీ సిబ్బంది ల్యాండింగ్ కోసం యత్నించడం ప్రమాదానికి కారణమని వెల్లడించింది.



## బాంబే హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులను జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు.

## నేడు విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు టెండర్లు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-




విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు రేపు టెండర్లు పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం రూ.21,616 కోట్లతో మెట్రో రైల్ ప్రాజెక్ట్ చేపట్టనుండగా.. ఇందులో విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ. 10,118 కోట్లు, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ. 11,498 కోట్లతో టెండర్లు పిలవనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50-50 పార్ట్నర్ షిప్ తో మెట్రో రైల్ ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టనున్నాయి. విశాఖ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద వీఎంఆర్డీఏ నుంచి రూ.4,101 కోట్లు, విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు.

## ఎయిర్ ఇండియాకు షాక్
## -4 షోకాజ్ నోటీసులు జారీ చేసిన డీజీసీఏ!



న్యూఢిల్లీ : ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) 4 నోటీసులు జారీ చేసింది. క్యాబిన్ సిబ్బంది విశ్రాంతి, వారి విధి నిబంధనలు, శిక్షణ నియమాలు, కార్యాచరణ విధానాలకు సంబంధించి ఎయిరిండియా పలు ఉల్లంఘనలకు పాల్పడినట్లు అందులో పేర్కొంది.జూన్ 20, జూన్ 21వ తేదీల్లో డీజీసీఏకు ఎయిర్ ఇండియా స్వచ్ఛందంగా ఇచ్చిన వివరాల ఆధారంగా జులై 23న షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

నిర్ణీత వ్యవధిలో స్పందిస్తాం!

"డీజీసీఏ జారీ చేసిన నోటీసులు అందాయి. వాటిపై నిర్ణీత వ్యవధిలో స్పందిస్తాం. మా సిబ్బంది, ప్రయాణికుల భద్రతకు మేము కట్టుబడి ఉన్నాము" అని ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి తెలిపారు.

మిగతా 2లో..

## 26 నుంచి సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు
బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన

2

## కాలధర్మం చెందాక వీలునామాతో తిరుమల శ్రీవారికి కోట్ల రూపాయల భారీ విరాళం

## ఎన్ని కుట్రలు చేసినా ప్రజలను వైయస్ఆర్‌సీపీకి దూరం చేయలేరు

కూటమి పార్టీలకు వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు హెచ్చరిక.

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



2019-24 వరకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే రోల్ మోడల్ గా నిలిచాయని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఏపీతో ఇతర రాష్ట్రలను పోల్చి చూశాయని జూపూడి తెలిపారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వైయస్ జగన్ మోహన్ రెడ్డి కంటే

ప్రజాభూమి

## ఎన్ని కుట్రలు చేసినా ప్రజలను వైయస్ఆర్‌సీపీకి దూరం చేయలేరు

మొదటిపేజీ తరువాయి

ఎక్కువ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా.. హామీల అమల్లో విఫలమైందని మండిపడ్డారు. ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ నడుస్తోందని.. వైయస్ఆర్‌సీపీ ప్రజలతో కలిసి కూటమి హామీల అమలు కోసం ప్రశ్నిస్తుంటే దాన్ని భరించలేక చంద్రబాబు తనకలవాటైన డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీశారని జూపూడి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే లేని లిక్కర్ స్కామ్‌లను బయటకు తీసి వైయస్ఆర్‌సీపీ నేతలను అక్రమ అరెస్టులు చేస్తున్నారని తేల్చి చెప్పారు. ఎన్ని కుట్రలు చేసినా.. వైయస్ఆర్‌సీపీ ప్రజల పక్షానా నిలబడుతుందన్నారు.ప్రజల ఆమోదం ఉన్నంతవరకు వైయస్ఆర్‌సీపీని, వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మీరేం చేయలేరని జూపూడి తేల్చి చెప్పారు.

# సంపాదకీయం

## ఇద్దరు ప్రాణ మిత్రుల విషయంలో బీజేపీ ఆలోచనలు ఎలా ఉన్నాయో?



బీజేపీకి ప్రాణ మిత్రులు వారు. ఈ మాట ఎందుకు అనాల్సి వస్తోంది అంటే కేంద్రంలో ముచ్చటగా మూడవసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, బీహార్ నుంచి జేడీయూ అధినేత నితీస్ కుమార్ అతి ముఖ్య కారణలు. వారి ఎంపీల మద్దతే ఎన్ డీయేకు ప్రాణ వాయు వుగా నిలుస్తోంది. అందుకే వారు బీజేపీకి ప్రాణ మిత్రులు కిందనే లెక్క. అయితే ఈ ఇద్దరు ప్రాణ మిత్రుల విషయంలో బీజేపీ ఆలోచ నలు ఎలా ఉన్నాయన్నదే చర్చగా ఉంది. ప్రస్తుతం ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవికి బీహార్ సీఎం నితీష్ కుమార్ కి ఇవ్వాలని కాషాయం పార్టీ ఆలోచలను చేస్తోంది అని ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారం మేరకే చూసుకున్నా బీజేపీ ఈ ప్రతిపాదన చేస్తోంది అంటే వెనక వ్యూహాలను రాజకీయ వర్గాలకు తెలియనివి కావు. జేడీయూని తగ్గించి వీలైతే తమలో కలుపుకుని బీహార్ ని సోలోగా ఏలాలన్నదే బీజేపీ పెద్దల ఆశ అని అంటున్నారు.నిజానికి నితీష్ కుమార్ విషయం చూస్తే నిన్నటి వరకూ ఏ బాదరా బంధీ లేని రాజకీయ నాయకుడు. వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయనకు ఒక్కడే కొడుకు నిశాంత్ కుమార్. అయితే నితీష్ ఊరుకున్నా జేడీయూ క్యాడర్ ఊరుకోవడం లేదు. అందుకే నిశాంత్ కుమార్ ని రంగాంలోకి దింపింది. ఆయనను నితీష్ కుమార్ తరువాత నాయకత్వం బాధ్యతలు తీసుకునేలా పావులు కదుపుతోంది. అంటే జేడీయూ నితీష్ కుమార్ తో ఆగిపోవడం లేదు. సరిగ్గా ఇక్కడే బీజేపీ ఇబ్బంది పడుతోంది. అందుకే నితీష్ ని ఉప రాష్ట్రపతిగా చేసి తాము బీహార్ పీఠం మీద కూర్చోవాలని చూస్తోంది. కానీ జేడీయూ నుంచి అంతగా సానుకూలత వ్యక్తం కావడంలేదు అని అంటున్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు విషయానికి వస్తే ఆయనకు కూడా ఢిల్లీ స్థాయిలో ఏదైనా రాజ్యాం బద్ధమైన పదవికి ఇవ్వడమో ఏదో చేసి ఏపీలో కూడా విస్తరించాలన్న వ్యూహాలు ఉన్నాయని చెబుతు న్నారు. అంతవరకూ ఎందుకు ఉప రాష్ట్రపతి పదవి విషయంలోనే నితీష్ తో పాటు చంద్రబాబు పేరు కూడా ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది. నిజానికి తన రోజు వారీ జీవితంలో 18 గంటలకు పైగా రాజకీయాలకే కేటాయించే చంద్ర బాబు రాజ్యాంగ బద్ధ పదవిలో కుదురుకోరు అని అంటారు. పైగా ఆయన ఏపీలో మరిన్ని ఏళ్ళ పాటు సీఎం గా ఉండాలని క్యాడర్ కోరుకుంటోంది. బాబుకు లోకేష్ అందుకు వచ్చిన వారసుడిగా ఉన్నారు. దాంతో పాటు వ్యూహరచనలో బాబు దిట్ట. ఆయన వద్దకు ఇలాంటి ప్రతిపాదనలు ఏవి వచ్చినా సున్నితంగానే పక్కన పెడతారు అని అంటున్నారు. అయితే ఏపీ బీహార్ ఇలా రెండు కీలక రాష్ట్రాలు ఇద్దరి కీలక మిత్రుల విషయంలో మాత్రం బీజేపీ తనదైన వ్యూహాలతోనే ముందుకు సాగుతుంది అని అంటున్నారు. దానికి ఉప రాష్ట్రపతి పదవి అందులో పరిశీలిస్తున్న పేర్లను చూస్తే అర్థం అవుతోంది అని అంటున్నారు. బాబు వయసు ఏడున్నర పదులు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఎనభై ఏళ్ళకు చేరువ అవుతారు. దాంతో బాబు రాజకీయాల నుంచి తప్పుకుంటే తాము ముందుకు రావలన్నది ఆలోచన కూడా కావచ్చు.కానీ నితీష్ చంద్రబాబుల విషయంలో బీజేపీ వ్యూహాలు ఎంతమేరకు నెరవేరుతాయన్నది ఎవరూ చెప్పలేరు. దాంతో బీజేపీ పొత్తులు ఎత్తులు మిత్రులు ఇలా వీటి విషయంలో కూడా చర్చ లోతుగానే సాగుతోంది రాజకీయాల్లో అల్టిమేట్ అధికారమే. బీజేపీ దానికి మినహాయింపు కాదు. మరి ఏపీలో బీహార్‌లో కమల వికాసం జరగాలంటే ఏమి చేయాలన్నది అందరి కంటే ఆర్ ఎస్ ఎస్ బీజేపీలకే ఎక్కువగా తెలుసు అని అంటారంతా. బీజేపీతో చెలిమిలో ఉన్న బాబు నితీష్ లు సైతం రాజకీయంగా ఉద్ధండులే కాబట్టి ఈ ఎన్డీయే మిత్రుల రాజకీయాలు వ్యూహాలు భవిష్యత్తులో కూడా ఆసక్తికరంగానే ఉంటాయని చెప్పకతప్పదు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం...మరో రెండు రోజులు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనంతపురం, ప్రకాశం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా కంచిలిలో 69 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డైంది.ఈ ప్రాంతాల్లో వర్షాలు: అదే విధంగా ఉత్తర కోస్తాంధ్ర, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముందని వాతావరణ విభాగం తెలిపింది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని పేర్కొంది. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల పడే అవకాశముందని సూచించింది.

భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని వెల్లడించింది. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పలుచోట్ల పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

మాయాపట్నంని చుట్టుముట్టిన రాకాసి అలలు: మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మాయాపట్నం గ్రామాన్ని రాకాసి అలలు చుట్టుముట్టాయి.

దీంతో సుమారు 70 ఇళ్లు ముంపులోనే చిక్కుకున్నాయి. తీరానికి సమీపంలో ఉన్న ఇళ్లు నేలకూలాగా, మరో 30 గృహాలు కోతకు గురై సముద్రంలో కలిసిపోనున్నాయి. ప్రజలను రక్షించేందుకు రెవెన్యూ, అగ్నిమాపక శాఖ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. సముద్రపు నీటిని మళ్లించేందుకు మార్గం ఏర్పాటు చేశారు.

గోదావరికి పెద్దఎత్తున వరద: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి పెద్దఎత్తున వరద వచ్చి చేరుతోంది. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద బుధవారం సాయంత్రానికి 27.90 మీటర్లకు నీటిమట్టం చేరింది. 48 గేట్ల ద్వారా గోదావరిలోకి 1.84 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోలవరం మండలం పట్టిసీమ వద్ద గోదావరి నదిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా కుడికాలువకు నీటి సరఫరా నిలిపివేశారు.

## ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ఆమోద ముద్ర వేసినట్లు చెప్పారు. తద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధి పొందాయన్నారు. పాలసీ లేక పరిశ్రమలకు కేంద్ర ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారం లక్ష్యంగా పాలసీని రూపొందించినట్లు వివరించారు. కేంద్రం, రాష్ట్రం నుంచి అనేక ప్రోత్సాహకాలు : ఏపీలో పెట్టుబడులకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయని పార్థసారథి తెలిపారు. ఈ పాలసీ ద్వారా పరిశ్రమలకు కేంద్రం, రాష్ట్రం నుంచి అనేక ప్రోత్సాహకాలు అందుతాయని పేర్కొన్నారు. విశాఖలో ఐటీ సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయన్నారు. ఎస్ఐపీబీ పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ సమ్మతించినట్లు వివరించారు. ఈ సంస్థ ద్వారా రూ.207 కోట్ల పెట్టుబడులు, 2500 మందికి ఉపాధి లభించనుందని పార్థసారథి వెల్లడించారు. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుందని ఇందుకోసం మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు, పరదేశిపాలెంలో 50 ఎకరాలు ఇవ్వడానికి మంత్రివర్గం ఆమోదించిందని పార్థసారథి వివరించారు. మధురవాడలో సత్వ నిర్మాణ సంస్థకు 30 ఎకరాలు ఇవ్వడానికి ఆమోదించినట్లు తెలిపారు.

సత్వ ద్వారా రూ.1500 కోట్ల పెట్టుబడులు, 25,000ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పార్థసారథి పేర్కొన్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు ఈఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ సంస్థకు 7.79 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ సమ్మతించినట్లు పార్థసారథి తెలిపారు. ఈఏఎన్ఎస్ఆర్ ద్వారా రూ.1000 కోట్ల పెట్టుబడులు, 10,000ల మందికి ఉపాధి లభించినట్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్ మౌలికసౌకర్యాల అభివృద్ధికి ఏపీఐఐసీ ద్వారా బీవీఎం ఎనర్జీ రెసిడెన్సీ సంస్థకు 30 ఎకరాలు కేటాయిస్తున్నట్లు వివరించారు. బీవీఎం ఎనర్జీ ద్వారా రూ.1950 కోట్ల పెట్టుబడులు, 15,000ల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి చట్ట సవరణలకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. వీఎంఆర్డీఏ పరిధిలో 1941 ఎకరాల భూసమీకరణకు మంత్రిమండలి అంగీకారం తెలిపినట్లు పార్థసారథి తెలియజేశారు. కేబినెట్ భేటీ ముగిశాక ముఖ్యమంత్రి చంద్రబాబు సహచర మంత్రులతో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా తన సింగపూర్ పర్యటన వివరాలను వారితో పంచుకున్నారు. వైఎస్ జగన్ నిర్వాకం వల్ల ఏపీ ప్రభుత్వంతో సింగపూర్ సత్సంబంధాలు తగ్గాయని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ సింగపూర్ ప్రభుత్వంతో మైత్రి పునరుద్ధరించుకోవాలని అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్సీపీ ఎన్ని తప్పుడు మెయిల్స్ పెట్టినా బాండ్ల ద్వారా రూ.9000ల కోట్లు వచ్చాయని చంద్రబాబు తెలిపారు.

## రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు 'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1, ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1, బీ కింద..., అలాగే, 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-శ్రీసిటీ (సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు

## ఎయిర్ ఇండియాకు షాక్ -4 షోకాజ్ నోటీసులు జారీ చేసిన డీజీసీఏ!

మొదటిపేజీ తరువాయి

జూన్ 20న ఎయిర్ ఇండియా స్వచ్ఛందంగా వెల్లడించిన వివరాల ఆధారంగా డీజీసీఏ 3 షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వీటిలో కనీసం 4 అల్ట్రా లాంగ్ హాల్ విమానాలకు సంబంధించిన క్యాబిన్ క్రూ డ్యూటీ, విశ్రాంతి నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయి. ఏప్రిల్ 27న నడిపిన రెండు విమానాల్లో, ఏప్రిల్ 28, మే 2న నడిపిన ఒక్కొక్క విమానంలో ఈ నిబంధనల ఉల్లంఘన జరిగిందని డీజీసీఏ నోటీసులో ఉంది.ఇక 2024 జులై 26, అక్టోబర్ 9, 2025 ఏప్రిల్ 22న నడిపిన విమానాలతో సహా కనీసం 4 విమానాలకు సంబంధించిన సిబ్బంది శిక్షణ, కార్యాచరణ విధానాల్లో కూడా ఉల్లంఘనలు జరిగినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి.డీజీసీఏ షోకాజ్ నోటీసులో-2024 జూన్ 24, 2025 జూన్ 13 తేదీల్లో నడిపిన విమానాలకు సంబంధించి ఫ్లైట్ డ్యూటీ పీరియడ్/ వీక్లీ రెస్ట్ (వారపు విశ్రాంతి) ఉల్లంఘనలు జరిగాయని తెలిపారు.జూన్ 21న ఎయిర్ ఇండియా స్వచ్ఛందంగా వెల్లడించిన వివరాల ఆధారంగా, డీజీసీఏ మరొక షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీని ప్రకారం, మూడు సందర్భాల్లో క్యాబిన్ క్రూ శిక్షణ, కార్యాచరణ విధానాల్లో ఉల్లంఘనలు జరిగాయి.అలాగే ఏప్రిల్, 10-11, ఫిబ్రవరి 16, మే 19, 2024 డిసెంబర్ 1 నడిచిన కొన్ని విమానాల్లోనూ నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు డీజీసీఏ వర్గాలు తెలిపాయి.ఇటీవలి కాలంలో కొన్ని నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఎయిర్ ఇండియా డీజీసీఏ రెగ్యులేటరీ స్కానర్ పరిధిలోకి వచ్చింది.

## 26 నుంచి సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానిం చనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవా సాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిఎం పారిశ్రా మిక వేత్తలను కోరనున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యం గా...ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

## కాలధర్మం చెందాక వీలునామాతో తిరుమల శ్రీవారికి కోట్ల రూపాయల భారీ విరాళం

హైదరాబాద్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి వైవీఎస్ఎస్ భాస్కర్ రావుకు చెందిన రూ. 3 కోట్లకు పైగా ఆస్తి, నగదును ట్రస్టీలు తిరుమల తిరుపతి దేవస్థానంకు అందించారు. వైవీఎస్ఎస్ భాస్కర్ రావు ఇటీవల కన్నుమూశారు.ఆయన చివరి కోరిక మేరకు ట్రస్టీలు తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు. భాస్కర్ రావు మరణానంతరం తన ఆస్తులను వీలునామా ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి అందేలా ఏర్పాటు చేశారు. ఈ మేరకు ట్రస్టీలు ఎం. దేవరాజ్ రెడ్డి, సత్యనారాయణ, లోకనాథ్ వీలునామాకు సంబంధించిన పత్రాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి అందజేశారు. రూ. 3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు రూ. 66 లక్షలను విరాళంగా ప్రకటిస్తూ భాస్కర్ రావు వీలునామా రాశారు. వనస్థలిపురంలో 'ఆనంద నిలయం' పేరుతో ఉన్న 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలోని భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం వినియోగించాలన్న ఉద్దేశంతో టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకులో దాచుకున్న డబ్బులో టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 36 లక్షలు, సర్వశ్రేయాస్, వేదపరిరక్షణ, గో సంరక్షణ, విద్యాదాన, శ్రీవాణి ట్రస్టులకు రూ. 6 లక్షల చొప్పున విరాళంగా ఇవ్వాలని ఆయన తన వీలునామాలో పేర్కొన్నారు.

ప్రజాభూమి



## కాలభైరవ స్వామికి ఆషాడ మాసం బహుళఅమావాస్య సందర్భంగా అభిషేకం ప్రత్యేక పూజలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్యంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ బహుళ అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఆషాడ మాసం బహుళ అమావాస్య సందర్భంగా పునరాశి నక్షత్రం పూర్వం రాజులు రాజేష్ శ్యామల హెూమాలు ఎంత ప్రతిష్టతిగా నిర్వహించేవారు కాశీలో విశ్వేశ్వర స్వామి, శ్రీశైలంలో మల్లికార్జున స్వామి, ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించేవారు అని అంతటి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అమావాస్య ఈరోజు కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు.అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. మీ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలలో ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## మైనార్టీ మహిళకు వాసుపల్లి రూ.10,000లు సాయం

### మాజీ ఎమ్మెల్యే దాతృత్వం పై ముస్లిం నేతల కృతజ్ఞతలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



మౌత్ క్యాన్సర్ తో బాధపడుతున్న మైనార్టీ మహిళకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000లు ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. 36 వార్డుకు చెందిన జోహార్ బేగం గత కొన్ని నెలలుగా నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. స్థానిక వైసీపీ నేతలు ద్వారా విషయం తెలుసుకొని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తక్షణమే సొంత నిధులతో రూ. 10,000 లను మెడికల్ ఖర్చులకు అందజేశారు. బాల్యం నుండి దక్షిణ ముస్లిం మైనారిటీలతో విడదీయరానీ బంధంగా ఏర్పడిందని, వారిలో ఒక కుటుంబ సభ్యుడిగా సహాయం అందించానని వాసుపల్లి తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నుండి ధైర్యంగా ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యంగా మళ్ళీ సాధారణ జీవితం గడపాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆమెకు భరోసా కల్పించారు. ఒక పక్క పేదరికం మరొకపక్క ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతున్న దక్షిణ నియోజకవర్గ ప్రజలకు అన్నదమ్ముడిగా తనకి తోచిన సహాయం నిర్వరామంగా అందజేస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డు అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, సౌత్ మేధావుల విభాగం అధ్యక్షుడు పిల్లా అప్పారావు, సౌత్ వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్ కాకి పద్మ, సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కడియం ప్రసాద్, మాజీ ధర్మకర్త కంటూముచ్చు సాగర్, జిల్లా నాయకులు జమీల్, చెన్నా శ్రీధర్, సీనియర్ నాయకులు బంగారి సత్యం, కంచు బోయిన కిషోర్, మాధవ్, స్వప్న, శత్రువు, లియాఖత, సుబ్రహ్మణ్యం, షబ్బీర్, సయ్యద్ భాను, మహమ్మద్ సలీం, రఫీ అహ్మద్, స్మిత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి నగర మేయర్ పీలా శ్రీనివాసరావు


ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ , జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారుల పై ఉందని తెలిపారు. జి వి ఎం సి పరిధిలో జోనల్ వారీగా ఎన్ని ఖాళీ స్థలాలు, పార్కులు ఉన్నాయని, వాటిలో ఆక్రమణకు గురైన స్థలాలు, కోర్టు కేసులు , తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో కలిపి 48 కోర్టు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఉన్న స్థలాల యొక్క డాక్యుమెంటేషన్ సరైన పద్ధతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా స్థలాలను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. .అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు పట్టణ ప్రణాళిక అధికారులు కృషి చేయాలని, ఖాళీ స్థలాలు, పార్కులు ఆక్రమణ జరగకుండా కాపాడాలని, కోర్టు కేసులో ఉన్న స్థలాల యొక్క వివరాల తోపాటు ఆక్రమణ జరిగిన ప్రాంతాల యొక్క ఫోటోలు మేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమించి వ్యాపారాల నిర్వహిస్తున్న వారికి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేసి ఆయా దుకాణాలను తొలగించాలని, భవన నిర్మాణదారులు రోడ్డుపై నిర్మాణ సామాగ్రి అయిన రాళ్లు,ఇసుక, సిమ్మెంటు వంటివి వేసేవారి నుండి అపరాధ రుసుము వసూలు చేసి వెంటనే ఆ డెబ్రీస్ ను తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా ఫిర్యాదులు వస్తున్నందున ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి చారించి వాటిని నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పార్కులు, జిమ్ లు,ఆట స్థలాలు ,టెన్నిస్ కోర్టు లాంటివి ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేసే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

## ఖైదీలకు వసతి సదుపాయాలు సక్రమంగా ఉండాలి ఉమ్మడి జిల్లాల జడ్జి భీమారావు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఖైదీలకు వశతి సదుపాయాలు సక్రమంగా ఉండాలి అని పుట్టపర్తి, అనంతపురం జిల్లాల(ఉమ్మడి జిల్లా) జడ్జి భీమారావు తెలిపారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని సభ్యుల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం వారు వంటగది, ఖైదీల గది, సరుకుల నిల్వగది పరిశీలించారు. అనంతరం వివిధ రికార్డు రిజిస్టర్ ను కూడా వారు తనిఖీ చేశారు.ఖైదీల గదులు, పరిసరాలు పరిశుభ్రత గా ఉండాలని సబ్ జైలు సూపర్డెంట్ శివప్రసాద్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా జడ్జి భీమారావు మాట్లాడుతూ, క్షణికమైన ఆవేశంలో నేరాలు చేశారని,ఆ నేరాలను భవిష్యత్తులో చేయకుండా చట్ట పరిధిలోనే జీవిస్తూ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మెలగాలని తెలిపారు.కాసేపు జడ్జి ఖైదీలతో నేరుగా మాట్లాడుతూ, తమకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని వారు నేరుగా అడగడం జరిగిందన్నారు. తదుపరి ఖైదీలు భుజించే భోజనాన్ని కూడా వారు రుచి చూశారు. ఖైదీలందరూ కూడా సత్ప్రవర్తనతో మెలగాలని,దీంతో శిక్ష తగ్గింపు ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను తమ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఖైదీలకు వైద్య చికిత్సలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు చేపట్టాలని జైలు సూపర్డెంట్ ను ఆదేశించారు. తదుపరి సబ్ జైలు ఆవరణంలో ఉన్న బావిని వారి చూసి, ఇది సబ్ జైల్లో అవసరం లేదని, నీటి సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించింది కదా? కావున ఈ విషయమై తమరు హైకోర్టుకు పరిష్కరించే విధంగా ఒక వినతి పత్రాన్ని అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశులు, న్యాయవాదులు సుమలత ,బాలసుందరి,బిల్లే రవీంద్ర,జైలు సూపర్డెంట్ శివప్రసాద్,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలపై ముందుగా స్పందించే నాయకుడు సీఎం చంద్రబాబు

### 13మందికి రూ.5.80లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే ముందుగా స్పందించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు.ధర్మవరం నియోజకవర్గంలో పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 13మందికి రూ.5.80 లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ్ కు ,ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ వర్తించక అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు పొందిననట్టు వారు వివరించారు. ఆరోగ్యం విషయంలో ఇలా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారన్నారు.ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో ఎంతో మంది ఇలాంటి సాయం అందిందన్నారు. నియోజకవర్గ ప్రజల తరుపున శ్రీరామ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెస్ రాజు గురించి మాట్లాడే హక్కు వైఎస్ఆర్సీపీ నాయకులకు లేదు

### జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమలేష్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఎమ్మెస్ రాజు గురించి మాట్లాడే హక్కు వైఎస్ఆర్సిపి నాయకులకు లేదు అని జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమలేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు , అనంతపూర్ లో స్నేహాలత అనే అమ్మాయిని, కడపలో నాగమ్మ అనే ఒంటరి మహిళను ఎంతో కిరాతకంగా చంపారు అని తెలిపారు.మరి ఇలాంటి ఎన్నో ఘటనలు మీ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో జరిగితే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెస్ రాజు ఆ కుటుంబాలకు న్యాయం చేయటం జరిగింది అని తెలిపారు.అతి తక్కువ సమయంలో మడకశిర ఎంఎల్ఏ గా గెలిచి టిడిపి, టిటిడి దేవస్థాన మండలిలో సభ్యులుగా పొంది, అందరికీ న్యాయం చేయటమే లక్ష్యంగా పెట్టుకున్న మనిషి అని తెలిపారు.నమ్మిన వారికి న్యాయం చేసే వ్యక్తి మా ఎమ్మెస్ రాజు అని వారు స్పష్టం చేశారు.

## ఆడబిడ్డ నిధి పథకానికి మంగళం పాడిన బాబు -వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నికలకు ముందు ఆడబిడ్డ నిధి అంటూ మహిళలను ఆ పెట్టి ప్రస్తుతం ఆ పథకానికి మంగళం పాడేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమైందని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి మండిపడ్డారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆడబిడ్డ నిధి పథకాన్ని ఎత్తివేస్తున్నామని పరోక్షంగా ప్రకటించడం ద్వారా మహిళలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయంపై గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచినా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోగా ఒక్కో పథకాన్ని ఎత్తేసి కుట్రలకు ప్రభుత్వం తెరదీస్తుందన్నారు. మోసపు హామీలు ఇచ్చి మహిళల ఓట్లతో గెలిచిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక వంచనకు గురి చేస్తున్నాయన్నారు. ఓట్ల కోసం మహిళలు నమ్మించేందుకు ఇంటింటికి మేనిఫెస్టో తీసుకొచ్చి ఫేక్ బాండ్లతో ప్రచారం చేసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది మహిళలు నమ్మించి వంచించడానికి చంద్రబాబు మరోసారి సిద్ధమయ్యారని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గతంలోను 2014 -19 మధ్య చంద్రబాబు పాలనలో రూ. 14.204 కోట్ల డాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా మాఫీ చేయకుండా మోసం చేశారన్నారు. దీంతో ఆ రుణాలు వడ్డీతో సహా రూ. 25. 424 వేల కోట్లకు చేరుకున్నాయని, వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలందరికీ ఆసరా, చేయూత పథకాల ద్వారా రూ. 25,500 కోట్లు వారి ఖాతాల్లోకి జమ చేశామన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పథకాలను ఇస్తూనే సూపర్ సిక్స్ అమలు చేస్తామని పవన్ కళ్యాణ్, చంద్రబాబు, లోకేష్ నమ్మబలికారని పేర్కొన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆలోచన తప్పించి, వాటిని అమలు చేసే ఆలోచన లేదని తమ చర్యల ద్వారా మరోసారి స్పష్టం చేశారన్నారు. ఆడబిడ్డ నిధి పేరుతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తామని ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా పథకం అమలుపై దృష్టి సారించలేదన్నారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మళ్ళీ మళ్ళీ అదే వంచన చేస్తున్నారన్నారు. ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్ ని అమ్మేయాలంటూ మంత్రి అచ్చెన్నాయుడు ద్వారా మాట్లాడించి సొంత పథకానికే మంగళం పాడేసే కుట్ర చేస్తున్నారని అర్థమవుతోందన్నారు.

## పార్టీ పటిష్టత కోసమే నూతన కార్యవర్గం ఏర్పాటు -బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పార్టీ అన్ని విధాలా పటిష్టంగా ఉండాలంటే దృఢమైన కార్యవర్గం తోనే సాధ్యమవుతుందని, అందుకోసమే ప్రస్తుతం ఉన్న కార్యవర్గాల్లో మార్పులు చేస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ సూచనల మేరకు గురువారం జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు తో కలిసి శ్రీరాములు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. హిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ 1- దాసరి ఈశ్వరయ్య, ఇంచార్జ్ 2- పెద్దయ్య, నియోజకవర్గ అధ్యక్షులుగా చౌళూరు కె. రామాంజనప్ప, ఉపాధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాయప్ప, కార్యదర్శిగా సిరివరం గంగాధరప్ప, కోశాధికారి, ఆఫీసు ఇంచార్జ్ గా గంగాధర్, బివిఎఫ్ కన్వీనర్ ఎం.రామాంజనప్ప, కోకన్వీనర్ వి. వెంకట్రాముడు లను నియమించారు. హిందూపురం పట్టణ కమిటీ అధ్యక్షులుగా కొట్నూరు గంగప్ప, ఉపాధ్యక్షులు సడ్లపల్లి నారాయణప్ప, ప్రధాన కార్యదర్శి ఖలందర్, కార్యదర్శి బాలం గంగాధర్, ఇన్ చార్జి 1 పల్లా నరసింహులు, ఇన్ చార్జి 2 బాలం గంగాధర్, బివిఎఫ్ కన్వీనర్ బాబు, బీవీఎఫ్ కోకన్వీనర్ ప్రేమ్ నాథ్. లేపాక్షి మండల కమిటీ అధ్యక్షులుగా టి.నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు కొండయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని పటిష్టం చేయడం కోసమే కమిటీల్లో మార్పులను తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్నికైన నాయకులందరూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించాలన్నారు. త్వరలో మండల కమిటీలు సెక్టార్ కమిటీలతో పాటు బూత్ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ నిధులు తక్షణమే విడుదల చేయాలి..!

### - వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి డిమాండ్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి(గుత్తి):



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన అన్నదాత సుఖీభవ నిధులు తక్షణమే విడుదల చేయాలని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గుత్తిలో వైసిపి అనుబంధ ఐటి విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వై.రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇంతవరకు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయకపోవడం విచారకరమన్నారు. ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు కుదేలు అవుతున్నారన్నారు.క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు.కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో ఇప్పటికే పంటలు పండక రైతులు దిక్కుతో చిన్న స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.. సరైన వర్షాలు లేక పంటలు ఇంతవరకు సాగు చేయలేదన్నారు. అరకొర పదునులో వేసిన పంటలు మొలకెత్తక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి ఇరవైవేల రూపాయలు అందించి ం తు ల న ు ఆదుకోవాలన్నారు. ఈసంవత్సరం కూడా పంటలు వేయాలన్నా రైతు చేతిలో రూపాయి లేదు.. కనీసం ఎకరాలు పదివేల రూపాయలు పంట సహాయం అందజేయాలన్నారు. ఒక్క పంటకు గిట్టుబాటుధర లేదు.. పండ్ల,కాయగూరల తోటల రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి గుత్తి మండల మాజీ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి,వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, రైతు విభాగం నాయకులు రామరంగారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవాళి మహానేస్తాలు చిత్రపటం ఆవిష్కరణ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థుల నడుమ సమాజాభివృద్ధి కోసం కొత్త బాటలు వేసిన102మంది ప్రపంచ మేధావులతో కూడిన వైతాళికుల చిత్రపటాన్నీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. చిత్రపటాన్ని అదే కళాశాలలో పనిచేస్తున్న రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ అయిన డా.బి. గోపాల్ నాయక్ బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని మేలుకొల్పే వారే వైతాళికులు.ఈచిత్ర పటంలోని మహనీయుల చే ప్రేరణ పొంది ప్రతి విద్యార్థి తమ జీవితాలను స్ఫూర్తి దాయకంగా మలచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఆశాభావం వ్యక్తం చేశారు.ఇందులో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అల్బర్ట్ ఐన్ స్టీన్,మహాత్మా గాంధీ,షేక్స్పియర్ , మదర్ థెరిసా, ఆల్బర్ట్ నోబెల్, విన్స్టంట్ చర్చిల్, నెపోలియన్ బోనపార్టీ,రవీంద్రనాథ్ ఠాగూర్,కారల్ మార్క్స్, కన్ఫ్యూషియస్, లెనిన్, పికాసో,కోఫి అన్నన్..వంటి ప్రపంచ ప్రఖ్యాతి చెందినకవులు, రచయితలు, కళాకారులు,సంఘ సంస్కర్తలు, సామాజిక,శాస్త్ర, సాంకేతిక,వైజ్ఞానిక, తత్వ రాజకీయ, క్రీడా, వ్యాపార,ఆర్థిక,విద్యావేత్తలతో కూడిన మానవాళి మహానేస్తాలు అని,తదితర 102 మంది ప్రపంచమేధావులున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా ఎస్.చిట్టెమ్మ,డా.బి.త్రివేణి, డా ఎస్. షమీఉల్లా,డా.బి. గోపాల్ నాయక్,ఎస్.పావని, హైమవతి, వెంకటలక్ష్మి, తాహిర్ అలీ,బి.ఆనంద్, జి.మీనా, జి.ధనంజయ ,అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రంకోటలో పి 4 కార్యక్రమం పై గ్రామసభ నిర్వహణ

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్)కార్యక్రమం పై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెక్రెటరీ వెంకటేశ్వరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ 2047 లో భాగంగా పేదరికం నిర్మూలన,ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.గ్రామంలో పి 4 పథకం కింద వచ్చే కుటుంబాలను సర్వే చేయడం జరుగుతుంది,గ్రామంలో ఎవరైనా ఆర్థిక స్థోమత కలిగి సహాయం చేసే వారు ఉంటే వారి ద్వారా కూడా పేదరికాన్ని నిర్మూలించవచ్చని అన్నారు. అదేవిధంగా రుద్రంకోట కూటమి నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధి,పేదరికం నిర్మూలన ధ్యేయంగా పని చేయడం జరుగుతుంది అని అన్నారు.గ్రామంలో ప్రతిరోజూ స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ చేయడం జరుగుతుంది మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, సామాజిక పెన్షన్లు,తల్లికి వందనం, ఉచిత గ్యాస్,రేషన్ కార్డులు,త్రాగునీటి సమస్యలు, విద్యుత్ దీపాలు సమస్యలు గురించి తెలపడం జరిగింది.గ్రామస్తులు కూడా సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.గ్రామస్తులంతా కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంకోట కూటమి నాయకులు కొవ్వాల క్రాంతి కుమార్, అమరవరపు వెంకన్న,కొరారి సత్యనారాయణ యతంసుబ్బారావు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు బిగిస్తే బద్దలగొడతాం స్మార్ట్ మీటర్లు పేదలకు భారం వామపక్షాలు ప్రజాసంఘాలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



స్మార్ట్ మీటర్లు పేదలకు భారమని ట్రూ అఫ్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని వామపక్షాలు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో స్మార్ట్ మీటర్లు ప్రజలపై భారాలు పై వామపక్షాలు ప్రజాసంఘాల నాయకుల అఖిలపక్ష సమావేశం న్యూ డెమోక్రసీ నాయకులు భూషణం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిపిఐ నాయకులు కారం ధారయ, సిపిఎం నాయకులు ఎన్ వి అప్పారావు సిరిబత్తుల సీతారామయ్య లో మాట్లాడుతూ దేశ ప్రధాని దోసి ఆదాని కి పేదల రక్తాన్ని దోచి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో లోకేష్ స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టమని చెప్పి ఇప్పుడు నోరు మెదపకపోవడం స్మార్ట్ మెటల్ బిగించమని చెప్పటం సిగ్గు సెట్ అన్నారు. ఇప్పుడైనా వాటిని బద్దలు కొడతామని అన్నారు.నాటి వైసిపి అయినా నేటి కూటమి ప్రభాతమైన అదా నీ దోస్తులేనని విమర్శించారు. మూడు రకాలుగా అమలు జరిగే స్మార్ట్ మీటర్ల విద్యుత్ బిల్లుల వల్ల రానున్న రోజుల్లో ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడతుందన్నారు. ప్రజలు అప్రమత్తమై స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లు బిగింపు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా ప్రజలు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్నం నాగేశ్వరావు, తెల్లం శంకరుడు, కారం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు అవాంతరం లేకుండా సాగునీరు అందించడమే ధ్యేయం
### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్


ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రైతుల సాగునీటి సరఫరాకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండటం కోసం ఏలూరు కృష్ణా కాలువలో ట్రాక్టర్లతో దమ్ము చేయించటం జరుగుతుందని, దీనిద్వారా కృష్ణా కాలువ ఆయకట్టు పరిధిలోని రైతుల అవాంతరాలు లేకుండా సాగు నీరు అందించేందుకు వీలు అవుతుందని" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదపాడు మండలంలోని పెరికీడు నుంచి కలపరు, గోగులంపాడు, ఏలూరు వరకు కృష్ణ కాలువలో నాచు తొలగించి దమ్ము చక్రాల ట్రాక్టర్లతో కాలువను దమ్ము చేయించే పనులను చేపట్టారు. ఇలా చేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డు తొలగి దిగువ ప్రాంత రైతులకు నీరు సులభంగా చేరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులు రెండు రోజులు సాగుతాయని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు అనంతరం ప్రతి ఎకరాకు పంట సాగుకు నీరు ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ బొప్పుడి కాశీ బాబు, నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్,పునుకొల్లు సర్పంచ్ కంభంపాటి సునీల్ కృష్ణ,అక్కినేని కృష్ణమోహన్,రావడ గాంధీ,సత్యవోలు ఎంపీటీసీ రంభ నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం ప్రజాభూమి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ కు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలు తో స్వాగతం పలికారు. ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, కలెక్టర్ కు ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆశీర్వచన మండపం నందు జిల్లా కలెక్టర్ నువేద పండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించారు., ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి ప్రకాష్, భీమేశ్వర స్వామి ఆలయం ఈవో రామకృష్ణంరాజు, వివిధ దేవాలయాల ఈవోలు, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నాం..... కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ఆత్రేయపురం

వైసీపీ హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూటమి ఏడాది పాలనలోనే చక్కదిద్ది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే బండారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛను మొత్తాన్ని ?1000 పెంచాలంటే జగన్ కు ఐదేళ్లు పట్టిందని కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి రోజే పింఛను మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచిందని ఆయన అన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లతో పాటు తల్లికి వందనం, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు వంటి ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే బండారు వద్ద కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## యూరియా వాడకాన్ని తగ్గించాలి..నానో ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి..

### ఆమోదించిన ఎరువులు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలి..లేనిపక్షంలో లైసెన్సులు రద్దు.. ఎరువుల సరఫరాపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారిమళ్లిస్తే దుకాణా యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఎరువుల మ్యానిఫెక్చర్స్, హెూల్ సేల్ , రిటైల్ డీలర్లు, వ్యవసాయ, సహకార, మార్క్ ఫెడ్ , డిసిఎంఎస్ తదితర అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మేవారిపై, బ్లాక్ మార్కెట్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎరువుల దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు వ్యవసాయశాఖ అధికారులతో కూడిన బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అథరైజ్డ్ ఎరువులు, పురుగుమందులు కాకుండా నిషిద్ధ, అనాధికారి ఎరువులు, పురుగుమందులు దుకాణాల్లో నిల్వచేసేందుకు ఎంతమాత్రం వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాకు నిర్ధేశించిన ఎరువులను దారిమళ్లించేందుకు ఎంతమాత్రం వీలులేదని ఈవిషయంపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. రైతుల అవసరాలకు ఎరువులు విక్రయించే సమయంలో సంబంధిత పత్రాలు పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా విక్రయించాలన్నారు. ఎరువుల మూమెంట్ ప్లాన్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిమితికి మించి ఎరువుల వినియోగం వల్ల తలెత్తే సమస్యలపై రైతులకు అవగాహన పరచాలన్నారు. జిల్లాలో పెద్దఎత్తున డ్రోన్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వాటిని ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్ లో ఎరువుల కొరతలేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించే సామాజిక బాధ్యత డీలర్లపై ఉందన్నారు. ఆక్వా కల్చర్ కు యూరియా తదితర ఎరువులు సరఫరా కాకుండా నియంత్రించాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల నిల్వలను తెలియజేసే రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వాటిని మండల వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈక్రాఫ్ నమోదు, బయోమెట్రిక్ ఆదారంగా ఎరువులను రైతులకు అందించాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు అందించాలన్నారు.సమావేశంలో ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, మార్క్ ఫెడ్ డిఎం ప్రసాద్ గుప్తా, డిసిఓ శ్రీనివాస్, పలువురు ఎరువుల మ్యానిఫెక్చర్స్, హెూల్ సేల్ , రిటైల్ డీలర్లు, డిసిఎంఎస్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల సాగులో ఉన్న భూములను ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు చేయొద్దు

### గిరిజనుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గిరిజనుల సాగులో ఉన్న భూములను పోలవరం నిర్వాసితుల కోసం కొనుగోలు చేయవద్దని కోరుతూ గిరిజనులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద జగ్గిశెట్టి గూడెంకు చెందిన గిరిజనులు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్షను ఉద్దేశించి సిపిఎం పార్టీ బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అందుగుల ఫ్రాన్సిస్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ జగ్గిశెట్టిగూడెం గిరిజనులు సాగు చేస్తున్న ఎల్ టి ఆర్, 1/ 70 చట్ట భూములైన సంబంధించి జగ్గిశెట్టిగూడెం గ్రామ రెవెన్యూ సంబంధించి సర్వేనెంబర్ 87/3. 90/1.90/3. 66/1. 64. 60/3.60/2.58/2.58/1.92/591/4.91/4 మరియు54/3 సర్వేలో మొత్తం35-20 సెంట్లు భూమి గత 37 నుంచి స్థానిక గిరిజనులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ భూములను గిరిజనేతర భూస్వాములు ఆర్ అండ్ ఆర్ లో పెట్టి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గిరిజనేతర భూస్వాములకు బుట్టాయగూడెం మండల రెవెన్యూ అధికారులు పూర్తి సహకారాలను అందించడం వలనే జరుగుతుందని, వీటిని వెంటనే నిలుపుదల చేసి, గిరిజనులు సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్ టి ఆర్ భూములను ఆర్ అండ్ ఆర్ కు కొనుగోలు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ప్రకటించారు. వివాదస్పద భూముల్లో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూసేకరణ నిలుపుదల చేయకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని సిపిఎం నాయకులు అన్నారు. ఆర్ అండ్ ఆర్ కు 1/70 చట్ట భూములు తీసుకోమని ప్రభుత్వం చెప్తూనే దొడ్డి దారిలో 1/70 చట్ట భూములను కొనుగోలు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కరరావు, ఉనుముల సూర్యచంద్రం, కొరసా జలపాలు, పూనెం దుర్గారావు, జగ్గుశెట్టి గూడెం గ్రామస్తులు ఉనుమల బాబురావు, లక్ష్మయ్య, వెంకన్న, ఉనుముల నాగమ్మ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## మెట్ట ప్రాంతంలో సుగంధ ద్రవ్యాలు పంటలకు అనుకూలం

### అంతర పంటలతో రైతు లాభం పొందవచ్చు

ప్రజాభూమి, కామవరపుకోట



మెట్ట ప్రాంతంలో సుగంధ ద్రవ్యాల పంటలను సాగు చేసుకుని అధిక దిగుబడి పొంది లాభాలు పొందాలని డైరెక్టర్ కె శ్రీనివాసులు అన్నారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం మండలంలోని పలు గ్రామాలలో ఈరోజు ఉద్యానవన శాఖ డైరెక్టర్ కె శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామం,కామవరపుకోట మండలం తడికలపూడి నగర్ కళ్ళచెరువు గ్రామాల్లో కే శ్రీనివాసులు పర్యటించారు. ఆ గ్రామాల్లో పండించే పంటలను ఆయన ఈరోజు పరిశీలించారు. తడికలపూడి గ్రామంలో పామాయిల్ పంటలో కోకో పంట సాగు అది కూడా సేంద్రియ పద్ధతులలో గోవుల పేడ గోమూత్రం తొట్లతో ఏర్పాటుచేసి వాటిని నిల్వ ఉంచి జీవామృతం తయారుచేసి పంటలకు పిచికారి చేయటం జరుగుతుంది. గ్రామాల్లో కొబ్బరి మరియు పామాయిల్ పంటలు మల్టీ క్రాఫింగ్ బహుళ పంట సాగు చేస్తున్న రైతుల తోటలను కలెక్షన్ సెంటర్ సోలార్ కోల్డ్ రూమ్ డ్రైవర్ యూనిట్స్ను సందర్శించారు. రైతులు రత్నగిరి నగర్ లో గూడూరు ప్రసాద్( ఇంజనీరింగ్ ప్రసాద్) కోకో కొబ్బరి మిరియాలు సాగు ఇతర పంటలు కూడా పరిశీలన చేశారు. ఆయన చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.రైతులకు కొత్త కొత్త పంటలు పండించే విధానాలను రైతులకు అవగాహన కలిగించే విధంగా ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుంది ఏ పంట వేస్తే ఎకరానికి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఎలా పొందవచ్చు అనే విషయాలు రైతులకు అవగాహన సదస్సులు వల్ల వ్యవసాయం లో మార్పు చేర్పులు తెలుస్తాయని ఒకరు ఇద్దరు కాకుండా రైతులందరూ కూడా వివిధ రకాల పంటలపై అవగాహన పెంచుకొని సేంద్రియ కృత్రిమంగా తయారు చేసుకున్న ఎరువులు రసాయనాలు వాడుతూ పురుగుమందులను వాడుకుంటా జీవామృతం సీజన్లో రేటు లేకుండా ఉన్నప్పుడు నిమ్మ అరటి రసాలను జ్యూస్ రూపంలో వివిధ రకాల పంటలకు పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుందని కూడా రైతులు ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులకు తెలియ జేశారు. తడికలపూడి, కళ్ళచెరువు, రత్నగిరి నగర్, కేవస్ రామవరం సామల చెందిన రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి: ప్రజా సంఘాల జె ఎ సి పిలుపు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక రామ నరసయ్య భవనంలో ప్రజా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. రైతు కూలీ సంఘం నాయకుడు కారం రాఘవ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ధర్మల సురేష్ (అఖిల భారత రైతు కూలీ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు) తెల్లం రామకృష్ణ(రైతు సంఘం), తెల్లం మునేశ్వరరావు (వ్యవసాయ కార్మిక సంఘం) సముద్రాల సుబ్బారావు( రైతు కూలీ సంఘం) కట్నం వీరాస్వామి ( ఏఐకేయూఎస్), తదితరులు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడం కోసం ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలందరూ వాటిని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇప్పుడు దాకా మనం కడుతున్న బిల్లు కొద్దిగా ఆలస్యమైనా 15 రోజులు గడువుల్లో కట్టుకునే వారమని కానీ ఈ స్మార్ట్ మీటర్ల వలన వెంటనే విద్యుత్ కట్ అయిపోతుందని, ఇది దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.స్మార్ట్ మీటర్లు ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజలపై చేస్తున్న దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని చిన్న చిన్న పరిశ్రమ అధిపతులు, వర్తక, వ్యాపారస్తులు, గృహ అవసరాలకు వినియోగించేవారు, ప్రజలందరూ ఈ విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. అలాగే ట్రూ ఆఫ్ చార్జీల పేరున ప్రజలపై మరింత భారం వేశారని యూనిట్ కి రెండు మూడు రూపాయలు ఉంటే అదనంగా మూడు రూపాయల యాబై పైసలు ట్రూ అప్ చార్జీల పేరు మీద అన్ని వర్గాల ప్రజలపై భారం వేశారని అన్నారు. . ప్రతిపక్షంగా ఉన్న పుడు తెలుగుదేశం, జనసేన పార్టీలు కరెంటు చార్జీలు పెంపును వ్యతిరేకించా యని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆనాడు మీటర్ బాక్సులు బద్దలు కొట్టారని, కానీ ఇప్పుడు అదే విధానాన్ని అంతకంటే ఘోరంగా అమలు చేస్తున్నారని దుయ్య బట్టారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై శనివారం నుండి మండలంలోని అన్ని గ్రామా లలో ప్రజలను ఉద్యమానికి చైతన్య పరుస్తూ సంతకాల సేకరణ చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు ఐదవ తేదీన బుట్టాయగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని ప్రజా సంఘాల జేఏసీ నిర్ణయించిందని చెప్పారు. ప్రజాసంఘాలు జరిపే ఆందోళనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు సిఐటియ నాయకురాలు మొడియం నాగమణి, కారం భాస్కర్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి, ఐఎఫ్టి యు జిల్లా అధ్యక్షుడు కెవి.రమణ,పి వై ఎల్ జిల్లా నాయకుడు తగరం బాబురావు, కెచ్చేల పోతిరెడ్డి, పి డి ఎస్ యు నాయకుడు బన్నె వినోద్, అరుణోదయ సాంస్కృతిక సమాక్య జిల్లా నాయకుడు కె. ప్రతాప్,పాల్గొన్నారు..

## ఉప్పరిల్లలో సుపరిపాలన తొలి అడుగు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని ఉప్పరిల్లలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ ఆదేశాలతో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లికి వందనం, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్న క్యాంటిన్ల పునరుద్ధరణ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువత ఉద్యోగాలు, రైతు సంక్షేమం గురించి వివరిస్తూ కరపత్రాలను పంచారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో బలిజే తమ్మిరెడ్డి, మంద్రు చెల్లారెడ్డి,మంద్రు గోపిరెడ్డి, బలిజే కొమ్మిరెడ్డి, మంద్రు చిన్నారెడ్డి, పెంటారెడ్డి, సోమిరెడ్డి, పూనెం సందీప్, కాలా రమేష్, పొడియం అర్జున్, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం క్షేమంగా ఇంటికి రావాలని కోరుకుంటూ భద్రవరంలో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో ఆంజనేయు స్వామి ఆలయంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కి పరిపూర్ణమైన ఆరోగ్యం అనుగ్రహించాలని కోరుకుంటూ ఆయన హైదరాబాదు లోని వైద్య సహాయం పొంది తిరిగి క్షేమంగా రావాలని గురువారం ఆయన అభిమానులు పూజలు నిర్వహించారు. హైదరాబాద్ లో యశోద హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యం తో ఆయన ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ భద్రవరం గ్రామంలో ఆంజనేయులు స్వామి గుడిలో ముద్రగడ అనుచరులు అభిమానులు పూజలు నిర్వహించారు. ముద్రగడ కుటుంబాని కి తామెప్పుడు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధిల అంకాల బాబు, ఎర్రమనేడి అప్పారావు, రెడ్డి వీరబాబు, సాకినరమణ ,నీలి వెంకటేశ్వరరావు, పసుపులేటి చక్ర రావు , అనపర్తి రాజు,ఇంకా అనేకమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముద్రగడ అభిమానులు పాల్గొని పూజలు నిర్వహించారు

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్ కు ఏపీఆర్ఎస్ఎ రూ.1లక్ష 10,116 విరాళం..

ప్రజా భూమి కాకినాడ




కాకినాడలో వచ్చే నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ మహిళల హాకీ టోర్నమెంట్ నిర్వాహణకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసు అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ కాకినాడ జిల్లా రూ. 1లక్ష 10,116 విరాళం అందజేసింది. ఈ మేరకు గురువారం కాకినాడ కలెక్టరేట్ లో ఏపీఆర్ఎస్ఎ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ పి.త్రినాథ్ రావు, సెక్రెటరీ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఏవో ఎస్.రమ్మోహన్ తదితరులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఆర్ఎస్ఎ, ఏపీజేఏసీ సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.

## ప్రగతి సూచికల లక్ష్యాల సాధనకు కృషిచేయండి..

- ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించండి
- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, జాబ్ మేళాల నిర్వహణపై దృష్టిపెట్టండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల వారీగా దార్శనిక ప్రణాళికల రూపకల్పన జరిగిందని, శాఖల వారీగా కీలక పురోగతి సూచికలు (కేపీఐ)లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రధానంగా ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెట్టి, రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయం, మత్స్య, పట్టు పరిశ్రమ, సాంఘిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర విజన్ – కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సూచికల్లో ప్రగతి మొత్తం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. ప్రగతి సూచికల్లో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 30 శాఖలకు సంబంధించి 523 కీలక ప్రగతి సూచికలు ఉన్నాయని.. వ్యవసాయ శాఖకు సంబంధించి ఏడు సూచికలున్నాయన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక రాబడి, ఆదాయానికి ప్రకృతి సాగు దోహదం చేస్తుందని, ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తుల సాధన అనేది ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కీలకమన్నారు. మనతో పాటు భవిష్యత్తు తరాలు రోగాలు బారినపడకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యమని వివరించారు. స్థానిక పరిస్థితులు, వనరులు ఆధారంగా రైతులను ఉద్యాన పంటలు దిశగా ప్రోత్సహించాలని.. జీవన ఎరువులు ఉపయోగించడం వల్ల ఎరువుల భారం తగ్గుతుందన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చులకు ఉపయోగపడేలా సీసీఆర్సీ కార్డుల ద్వారా సత్వరం బ్యాంకు రుణాలు మంజూరయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎక్కడా రుణాలు మంజూరు కాలేదనే పరిస్థితి ఉండకూడదన్నారు. వార్షిక రుణ ప్రణాళికల ఆధారంగా రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్న్‌షిప్, అప్రెంటీస్ ద్వారా యువతకు జాబ్ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలు లభిస్తాయని.. వీటి ఆధారంగా మెరుగైన కెరీర్‌ను అందుకునేందుకు వీలుంటుందన్నారు. వీటికి సంబంధించిన స్కీమ్‌లను యువత సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వయం ఉపాధి మార్గాలపైనా అవగాహన కల్పించాలని.. ఇందుకు అందుబాటులో ఉన్న పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా వంటి పథకాలను ఉపయోగించుకునేలా చేయిపట్టి నడిపించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి విభాగానికి సంబంధించి మొత్తం ఆరు సూచికలు ఉన్నాయని.. వీటిలో పురోగతికి కృషిచేయాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి ఎంటీఎఫ్, ఆర్‌టీఎఫ్‌తో పాటు వసతి గృహాల్లో ప్రవేశాలపై దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు బంగారు బాటలు వేసుకోండి

- ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం పరంగా మెరుగైన మార్పులు చేయడంతో ప్రవేశాలు పెరిగాయని, వీటిని సద్వినియోగం చేసుకొని కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు.విజయవాడ కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నతపాఠశాలను కలెక్టర్ లక్ష్మీశ గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా.. లేదా? ఆహారం నాణ్యత ఎలా ఎంది? వంటి విషయాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 370 మంది విద్యార్థులుండగా అందరూ పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేస్తున్నట్లు తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో పోషక విలువలతో కూడిన భోజనం చాలా బాగుంటుందోని, తామంతా ఇక్కడే తింటున్నామని చిన్నారులు చెప్పారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడంతో పాటు సరైన ప్రవర్తన కూడా ముఖ్యమని.. ఇవి రెండూ ఉన్నప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి అవకాశముంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థ బాగా మెరుగుపడిందని.. పిల్లలు, తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. చిన్నారులను అన్ని విధాలా సరైన దారిలో నడిపించే లక్ష్యంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం నిర్వహించిందని.. ఇందులో భాగంగా నిర్వహించిన గ్రీన్ పాస్‌పోర్ట్, తల్లికి వందనం వంటి వినూత్న కార్యక్రమాలు కూడా విజయవంతమయ్యాయన్నారు. చిన్నప్పటి నుంచే విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు సరైన దిశగా వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతోందని.. మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలుపైనా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్ తరగతులు నిర్వహించేందుకు చొరవ తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ వెంట పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహాచార్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రజల ఆర్థిక అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ లక్ష్యసాధన కొరకు అధికారులు కృషి చేయాలి
ఎంపీడీవో లు ఏపీఓల సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ.



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం లోని పెద శంకర్లపూడి లో ఉన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ క్యాంప్ కార్యాలయం లో నియోజకవర్గం లోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాలకు సంబంధించిన ఎంపీడీఓ లు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ పి ఓ లతో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ రూరల్ ఏరియా లోని ప్రజల అవసరాలకి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యం గా గ్రామాల్లో పారిశుద్యం, మంచి నీటి అవసరాలు, వీధి లైట్లను ఏర్పాటు చేయడం, వీదుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించడం, మురుగు కాల్వ ల నిర్మాణం, పేద ప్రజలకు ఉపాధి కల్పిండమే ముఖ్య ధ్యేయం గా కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం గా పని చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రతీ మండలం లో ఇదే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ ప్రభుత్వంలో పల్లెల్లో పేరుకుపోయిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం తోపాటు ఆయా పల్లెలను అభివృద్ధి బాటలో తీసుకురావాలని కోరారు. ప్రతీ ప్రభుత్వ అధికారి ప్రజలతో స్నేహపూర్వకంగా మసులుకుంటూ వారి అవసరాలు పట్ల అవగాహన పెంచుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ విషయంలో తాను అండగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి ఫలాలను కడ వరుసలో ఉన్న లబ్ధిదారుల వరకు చేరేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారు. రాష్ట్రంలోనే ప్రత్తిపాడు నియోజవర్గం ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి పథంలో ముందడుగు వేసి ప్రజల మనలతోపాటు ప్రజా ప్రతినిధుల అభినందనలు కూడా పొందాలని ఈ సమీక్ష సమావేశంలో ఆమె అధికారులకు వెల్లడించారు. ఈ వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాలను నియంత్రించేందుకు దోమల బెడద నుండి ప్రజలను సమర్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటివరకు నియోజవర్గంలో ప్రతి మండలంలో ఉన్న ఆయా గ్రామాల అపరిస్కృతంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి అధికారులతో పాటు ప్రభుత్వం సమిష్టి కృషి చేద్దామని ప్రజల అవసరాల తీర్చి మంచి ప్రభుత్వంగా ఈ ప్రభుత్వానికి పేరు తేవాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుకు అనేక లాభాలు: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించు వచ్చు.

ఆరోగ్యకరమైన పంటల అందించవచ్చు.
ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి)






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమములో భాగముగా మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి(బుజ్జి) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ద్వారా రైతుకు ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఈ వ్యవసాయం ద్వారా రైతుకు తక్కువ పెట్టుబడి తో పాటు ఎక్కువ ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతు తమ పంటకు చీడ పేడ రాకుండా చర్యలు చేపడితే రైతులు వేసుకున్న పైర్లకు శ్రేష్టమైన బలం చేకూరి ప్రజలకు ఆరోగ్యవంతమైన పంటను అందించవచ్చు అన్నారు. ఈ వ్యవసాయం సాగు లో అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు శిక్షణా కార్యక్రమాలను రైతులు తూ.. చా పాటిస్తే ఎక్కువ దిగుబడితోపాటు గిట్టుబాటు ధర రైతుకు కలిగి ఆర్థిక పరిపుష్ఠితి కి చేరు కుంటాడన్నారు. మండలంలోని రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు సూచనలు పాటించి తమ రంగంలో ఆర్థిక అభివృద్ధి పొందాలని ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆకాంక్షించారు. రైతుకు ప్రభుత్వం అందించే సబ్సిడీలతో కూడిన పంటలను పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా లక్ష్యసాధనకు వ్యవసాయ శాఖ అధికారులు రైతుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే పంటలు ప్రజల ఆహారానికి మంచి శక్తివంతంగా ఉంటాయన్నారు. ప్రస్తుత పరిస్థితిలో వ్యవసాయం రైతులకు కత్తి మీద స్వాముగా ఉందని పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతిలో వచ్చే మార్పులు వల్ల కురిసే వర్షాలతో రైతులు ఎంతో నష్టాన్ని చవిచూస్తున్నారని క్రిమిసంహారక మందులు ఎరువుల ద్వారా రైతులు ఎంతో ఎక్కువ పెట్టుబడులను పెడుతున్నారని తద్వారా పంట చేతికొచ్చే సమయంలో నష్టపోతున్నారని గొల్లపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సాధిస్తే వ్యవసాయంలో వచ్చే నష్టాలను నివారణ చేసుకుంటూ తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంటను ప్రజలకు అందించగలరని ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల వ్యవసాయాధికారి అమృత ఏలేశ్వరం ఉద్యానవనాదికారి దివ్య శ్రీ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ టీ లు వర్మ , మజ్జి నాగేశ్వరావు,చిన్నబాబు ఎమ్ టీ లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్ల్ శిక్షణలో పాల్గొన్నారు.

## సామర్లకోటలో శాకాంబరీ దేవి అవతారంలో శ్రీ వాసవి అమ్మవారు

ప్రజా భూమి సామర్లకోట





కాకినాడ జిల్లా సామర్లకోట మండల కేంద్రంలోని పెద్ద బజారు వీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం అమ్మవారు శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆషాఢ మాసం సందర్భంగా కందుకూరి భద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని కూరగాయలు, పండ్లతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలోమహిళలు సామూహికంగా అమ్మవారికి చీర సారెలను సమర్పించారు. ఆషాఢ మాసంలో శాకాంబరీ దేవి అలంకరణ నిర్వహించడం వెనుక ఉన్న విశిష్టతను ఆలయ పూజారి వివరించారు.ఆషాఢ మాసం వర్షాకాలం ప్రారంభాన్ని సూచిస్తుంది.ఈ సమయంలో ప్రకృతి పచ్చగా,సస్యశ్యామలంగా ఉంటుంది. శాకాంబరీ దేవి దుర్గాదేవి యొక్క అవతారాలలో ఒకటి.ఆమె తన శరీరం నుండి శాకములను (కూరగాయలు,పండ్లు) సృష్టించి లోకాన్ని కరువు నుండి రక్షించిందని పురాణాలు చెబుతున్నాయి.ఈఅలంకరణ ద్వారా అమ్మవారిని ఆరాధించడం వల్ల పంటలు సమృద్ధిగా పండి,ప్రజలకు సుఖశాంతులు చేకూరుతాయి. ధాన్యం, కూరగాయలు,పండ్లు సమృద్ధిగా లభించి, ప్రజలుఆకలి బాధలు లేకుండా జీవిస్తారని ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కటకం త్రిమూర్తులు,కటకం సతీష్,కుసుమంచి బాబీ,కంచర్ల నాగేశ్వరరావు,కటకం కృష్ణ సుజన్,దొంతుల రమేష్,కంచర్ల మల్లిబాబు,కంచర్ల సత్యనారాయణ,కంచర్ల భాగ్యలక్ష్మి కటకం రత్న కుమారి,కటకం హైమావతి,కంచర్ల సుష్మ,కంచర్ల కుమారి, కంచర్ల లలిత,కటకం స్వాతి, పాలకుర్తి శాంతి,సంగీత,దివ్య,శ్రీలక్ష్మి, రజని,ఉమ,రమాదేవి,నేతి సుష్మ, కందుకూరి లక్ష్మి,కంచర్ల లక్ష్మి,రాధ, సీత తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

ప్రజా భూమి జగ్గంపేట



వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో 3 రోజుల ప్రకృతి వ్యవసాయం పై శిక్షణా కార్యక్రమం, జగ్గంపేట జి.శ్రీనివాస్ అధ్యక్షతన ప్రారంభించడం జరిగినది.వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించారు. ప్రకృతి సిద్ధమైన పశువుల ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, వంటి వాటిని వాడటం ద్వారా మనం తినే ఆహార పదార్థాల లో కాలుష్యాన్ని అరికట్ట వచ్చని అన్నారు. ప్రస్తుతం పండిస్తున్న పంటలలో అనారోగ్య కారణాలైన రసాయన ఎరువులు పురుగుమందుల వలన విష పదార్థాల ప్రభావం వలన మానవాళి ఆరోగ్యం దెబ్బ తింటుందని, దీని పై గ్రామ స్థాయి లో రైతులకు ప్రతీ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ గ్రామం లోను ప్రకృతి వ్యవసాయం జరిగే టట్లుగా చర్యలు తీసుకోవాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. రాబోయే రెండు రోజులు ప్రతీ ఒక్కరు ప్రకృతి వ్యవసాయం లో మెళకువలను సరిగ్గా అవగాహన చేసుకొని మీ గ్రామ రైతులకుఅవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమములో ముఖ్యముగా చర్చించిన విషయాలు 365 రోజులు భూమి పై పచ్చని మొక్కలతో ఆచ్ఛాదన ఉండే విధంగా ప్రతీ రైతు అవగాహన పెంచుకోవాలని అన్నారు. నేలను ఎక్కువ సార్లు దుక్కి చేయడం వలన భూమి పై పొరలో ఉండే మిత్ర పురుగులు/నవాక్ష్మ జీవులు నశిస్తాయని అన్నారు. దేశీ విత్తనాలను వాడటం ద్వారా పంటలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొంటాయని అన్నారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట వ్యవసాయ అధికారి .నరసింహం గండేపల్లి వ్యవసాయ అధికారి .శ్రీరామ్ ఉద్యానవన అధికారి శ్రీవల్లి AEO లు చంద్రమౌళి, వసంత ,మాస్టర్ ట్రైనర్ గణేష్, భాస్కరరావు గారు, రమణి , జగ్గంపేట మరియు గండేపల్లి మండ లాల వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లోరాష్ట్రంలో టాప్ 5 లో స్థానం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రశంసలు కృతజ్ఞతలు.

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువనేత నారా లోకేష్ ఆదేశాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయడంలో రాష్ట్రంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఐదో స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కార్యాలయం ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ఏడాది పాలనపై ఎమ్మెల్యే సత్యప్రభ అధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి శ్రేణులు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ,ప్రజల సమస్యలను,అభిప్రాయాలను తెలుసుకొని మై టీడీపీ యాప్లో నమోదు చేశారు.నియోజకవర్గంలో ఎప్పటి నుండో అభివృద్ధికి నోచుకోని పలు రహదారులను,అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పరచడంలో సఫలీకృతమయ్యారు. ఏడాదిలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన ఆమె నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా దృష్టి సారించి స్థానిక నేతలతో కలిసి ప్రణాళికలు చేపడుతున్నారు. నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభను పలువురు సీనియర్ నాయకులు ప్రశంసిస్తున్నారు. తమ ఎమ్మెల్యే రాష్ట్రంలోనే ఐదో స్థానంలో ఉండడంతో టిడిపి శ్రేణులు మా 'మంచి ఎమ్మెల్యే' అంటూ సంబరాలు జరుపుకుంటున్నారు. రాష్ట్రంలో నెల్లూరు రూరల్ అగ్రస్థానంలో ఉండగా ప్రత్తిపాడు నియోజవర్గం అయిదో స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ సుపరిపాలన కార్యక్రమం విజయవంతం చేసిన టీడీపీ శ్రేణులు, కూటమి శ్రేణులు లందరికీ ప్రశంసలతో పాటు కృతజ్ఞతలు తెలుపారు.

# కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పనులు కోర్టు తీర్పుకనుగుణంగా చేపట్టాలి
## కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



కోటిపల్లిబి నరసాపురం రైల్వే లైన్ జాయింట్ సర్వే ప్రక్రియ ను ఇటీవల కోర్టు వెలువరిం చిన తీర్పు కనుగుణంగా త్వరితగతిన పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రెవెన్యూ రైల్వే అధికారులను ఆదే శించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు రైల్వే రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి జాయింట్ సర్వే పురోగతి, భూసేకరణ ప్రక్రియలో అడ్డం కులు పరిష్కార స్థితిగతులు నష్టపరిహారాల చెల్లింపు ఇత్యాది అంశాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే పాత కొత్త అలైన్మెంట్ లు ప్రకారం సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పలుచోట్ల భూసేకరణలో ఉన్నఇబ్బం దులను అధిగమించి భూ సేకరణను పూర్తి చేయాల న్నారు. మార్కెట్ విలువల ప్రకారం భూ నష్టపరి హారా లు చెల్లింపు, అలైన్మెంట్లో బహు స్వల్పంగా ఉన్న నిర్మాణాలకు నష్టపరి హారాలు, చెట్లకు నష్టప రిహారాలను లెక్కించి అందించే ఏర్పాట్లు వేగవం తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్ రైల్వే శాఖ గుంటూరు ఉప ముఖ్య ఇంజనీర్ శ్రీధర్ జూనియర్ ఇంజనీర్ పి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సహాయ అధికారిణిగా సుధా మాధవి

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం కార్మిక సహాయ అధికారిణిగా ఏ.సుధా మాధవి గురువారం బాధ్యతలు చేపట్టారు. అదే కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదోన్నతిపై మాధవి ఏ ఎల్ వో గా బాధ్యతలు స్వీకరించారు. కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న టి.నాగ మాధవి ఇప్పటి వరకు ఏ ఎల్ వో గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుధా మాధవి మాట్లాడుతూ చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు కార్మికులకు సక్రమంగా అందేలా కృషి చేస్తానన్నారు. కార్మికులకు సమస్యలు ఉంటే నేరుగా తన మొబైల్ నెంబర్ 9492555058 కి ఫోన్ చేసి స్వయంగా సంప్రదించ వచ్చునని సుధా మాధవి తెలిపారు.

# శాకాంబరీ దేవిగా శ్రీమహలక్ష్మి అమ్మ వారు
## హసన్ బాద్ లో ఆషాడం సారె సమర్పణ



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్మీ అమ్మవారిని శాకంబరిగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు పసుపు కుంకుమ,పండ్లు స్వీట్స్, పువ్వులు మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి ఆషాఢం సారెను సమర్పించారు. ఉండి వీరభద్ర శర్మ బ్రాహ్మత్వంలో మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన,లలితా స్తోత్ర పారాయణం చేసి మంత్ర పుష్పం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,చేనేత శ్రామిక నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్, విద్యా కమిటీ ఛైర్మన్ జాన మళ్ళిబాబు,వార్డ్ సభ్యులు గొల్ల పల్లప పద్మరాజు,బట్ట శ్రీనివాసరావు,త్రిమూర్తులు, కాలేపు గంగయ్య,కాలేవు ఓం నమఃశివాయ,కాలేవు వీర వెంకట సుబ్రహ్మణ్యం, బట్టా సూర్యనారాయణ,ఆంద్ర సాంబశివరావు,బత్తుల శ్రీను యర్రా కోటేశ్వర రావు గ్రామస్థులు,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికప్పుడు మాల్ డ్రింక్ నిర్వహించండి.ఆర్డీవో దేవరకొండ అఖిల.

ప్రజాభూమి,రామచంద్రాపురం.



రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆర్డీవో దేవరకొండ అఖిల పరిశ్రమల యాజమాన్యాల సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో గురువారం సాయంత్రం సంక్షోభ నివారణ కమిటీ లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం ఆర్డిఓ దేవరకొండ అఖిల అధ్యక్షతన జరిగింది. ఈ మీటింగ్ ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పరిశ్రమల సమీపాన ఉంటున్న ప్రజలకు ఆయా పరిశ్రమలల్లో సంభవించే ప్రమాదాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (కాకినాడ) కే. రాంబాబు మాట్లాడుతూ ప్రమాదకర కర్మాగారాలలో తీసుకోవల్సిన భద్రతా ప్రమాణాలు, ఈ కమిటీ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఎం.పి.డి. ఓ లు, అగ్నిమాపక అధికారులు, మెడికల్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, ఇతర కమిటీ సభ్యులు, డివిజన్ పరిధిలో పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీయండి...
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధనను అందించడంతో పాటు సృజనాత్మక శక్తిని వెలికితీసేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. స్వరాంధ్ర - 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో ఎ.కొండూరు, రెడ్డిగూడెం, గంపలగూడెంలలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో మైనార్టీ విద్యార్థులతో పాటు బీసీ, ఎస్టీ, ఎస్సీలతో పాటు విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) ద్వారా మూడు దశలలో 29 పాఠశాలలను ఎంపిక చేసుకుని ఐకాన్ స్కూల్స్గా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం 6 కోట్ల 72 లక్షల రూపాయలను మంజూరు చేసి రూ.4 కోట్ల 72 లక్షలు నిధులను విడుదల చేయడం జరిగిందని ఇప్పటికే 2 కోట్ల 32 లక్షల రూపాయల పనులను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆయా స్కూల్స్లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, కంప్యూటర్ ల్యాబ్లను ఏర్పాటు చేసి విద్యార్థులు మెరుగైన పరిశోధనలు చేసేలా, వినూత్న ఆలోచనలను కార్యరూపమిచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్స్ విత్ స్పెషల్ నీడ్ పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రై సైకిళ్లు, బ్రెయిలీ కిట్లు, ఎల్బో క్రచ్లు, టీఎల్ఎం కిట్లు, వీల్ ఛెయిర్లు, వాకింగ్ స్టిక్లు వంటి ఉపకరణాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికులు, బడిమానిన పిల్లలను గుర్తించి ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించడంద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని.. జిల్లాలో 94 వేల 480 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు జతల స్కూల్ యూనిఫామ్, బెల్ట్, బ్యాగు, బూట్లు, నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# చించినాడ బ్రిడ్జి పై రాకపోకలు నియంత్రణ-కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం మధ్య చించినాధ వద్ద బ్రిడ్జి మరమ్మతుల కారణంగా బారీ వాహానాల రాకపోకలు నిలిపి వేస్తున్నట్టు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. నేషనల్ హైవే-216 పాత నం. 214 పై 1995 సం౹౹ం౹౹ నుండి 2001 సం? వరకు ఆర్ అండ్ బి స్పెషల్ డివిజన్, భీమవరం, వారి ద్వారా నిర్మించబడిన చించి నాడ వంతెన (చించినాడ బ్రిడ్జ్)ప్రస్తుతం అతి శీఘ్రంగా మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ వెల్లడించారు.. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు రోడ్డు రవాణా, ఆర్ అండ్ బి ఆర్టీ సీ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి చించినాడ వంతెన పై రాకపోకలు నిలుపుదల చేస్తూ రావులపాలెం మీదు గా రాకపోకలు సాధిం చాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు చించినాడ వంతెనపై అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించా రన్నారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు, ఈ వంతెనపై గరిష్ఠంగా గంటకు 30 కిలోమీటర్ల వేగంతో కేవలం లైట్ మోటార్ వెహికల్స్ ప్రయాణించడా నికి మాత్రమే అనుమతి ఇవ్వబడిందనీ మిగతా అన్ని రకాల వాహనాల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రజల సౌకర్యార్థం, రవాణా భద్రతను దృష్టిలో ఉంచు కొని ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు ఆర్టీసీ ఆర్ఎం రాఘవ శ్రీనివాసు, జాతీయ రహదారులు ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయి శ్రీనివాసు ,జాతీయ రహ దారులు ఏఈ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

# డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు విధిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాభూమి అమలాపురం



డ్రైవిగ్ లైసెన్స్ తో పాటు విధిగా హెల్మెట్ కలిగివుండాలని అంబెద్కర్ కోనసీమ జిల్లా రవణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావుసూచించారు. గురువారం అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల వద్ద రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లు లేకుండా, హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ చేస్తున్న కాలేజీ విద్యార్థులకు చెందిన17మోటార్ బైక్ లపై కేసులు నమోదుచేసి సీజ్ చేసారు. ఈ తనిఖీలు ప్రతి కళాశాల వద్ద నిరంతరం కొనసాగుతాయని,బైక్ మీద కాలేజీకి వచ్చే ప్రతి విద్యార్థి విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,విధిగా హెల్మెట్ ధరించాలని దేవిశెట్టి శ్రీనివాసరావు సూచించారు. కళాశాలల యాజమాన్యాలు, తల్లితండ్రులు బాధ్యత వహించాలన్నారు. రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి క్షేమంగా ఉండాలనేది తమ ఉద్దేశ్యం అన్నారు. రోడ్డుప్రమాదం వలన ఏ విద్యార్థి ఉజ్వల భవిష్యత్ వ ం ద ్ య లో ఆగిపోకూడదని రహదారి భద్రత విషయంలో ఉపేక్షించేది లేదన్నారు. కౌన్సిలింగ్ ఇచ్చిన తరువాత మాత్రమే వాహనాలు విడుదల చేస్తామని డీటీవో తెలిపారు. వాహనాల రిలీజ్ కొరకు హెల్మెట్ తీసుకుని ఆర్టీఏ కార్యాలయానికి కౌన్సిలింగ్ కి రావాలని విద్యార్థులకు డీటీవో సూచించారు. తనిఖీల్లో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ రవికుమార్ జ్యోతి సురేష్ కౌశిక్ పాల్గొన్నారు

# వాట్సాప్ ద్వారా నగర సమస్యలకు పరిష్కారం-అందుబాటులో వాట్సాప్ నెంబరు: 98666 57600
## - జిల్లా కలెక్టర్ (ఆర్ ఎం సి కమిషనర్ పూర్తి అదనపు బాధ్యతలు) పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలోని పారిశుధ్యం, ఇంటి పన్నులు, మురుగు నీటి పారుదల, త్రాగునీరు, రోడ్డు మరమ్మతులు, ట్రాఫిక్, ధ్రువీకరణ పత్రాలు తదితర ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వాట్సాప్ నెంబరు 98666 57600 ను అందుబాటు లోనికి తీసుకుని రావడం జరిగిందనీ తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మరియు నగర కమిషనర్ (ఎఫ్ .ఏ .సి ) పి. ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు. 98666 57600 నెంబరుకు నగర ప్రజలు తమ పేరు, నివాస ప్రాంతం, సమస్య వివరాలు పంపించాలన్నారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసి పరిశీలన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సేవ లు నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కోసం ప్రత్యేకంగా అందుబాటు లోనికి తీసుకుని రావడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వం అందచేస్తున్న సేవలను వేగంగా, సులభంగా ప్రజలకు చేర వేయాలనే ఉద్దేశంతో వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సీఎం హామీ అమలు దివ్యాంగుల పింఛన్లు ఆరోగ్య పింఛన్లుగా మార్పు
## ఆగస్టు 1 వ తేదీ పెన్షన్ పంపిణీ చెయ్యడం జరుగుతుంది
## - జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ... " అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయడమే ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాకొవ్వూరు నియోజక వర్గానికి చెందిన కోవూరు, తాళ్లపూడి మండలాలకి చెందిన అలజింగి అరుణ, పెంట మధురిమ, మారిశెట్టి వెంకన్న లకు ప్రస్తుతం అందిస్తున్న రూ.6 వేల దివ్యాంగుల పింఛన్ల ను ఆరోగ్య పింఛన్లుగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ను 2025 జూలై 1న వారి పర్యటన సందర్భంగా కోరడం జరిగిందన్నారు. తగిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు జిల్లా కలెక్టరు వెంటనే చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి , ఆయా దరఖాస్తులను పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ సిఫార్సు చెయ్యడం జరిగిందని తెలిపారు. సదరు వైద్య నివేదిక ను పరిశీలించి, వారు మానసిక వైకల్యం తో మంచానికే పరిమితం అయిన పరిస్థితిలో ఉన్నట్లు గుర్తించి , ఆమేరకు ఆరోగ్య పింఛన్లుగామార్పు చేయుటకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. అలజింగి అరుణ (కొవ్వూరు మండలం - పశివేదల) బీ పెంట మధురిమ ( తాళ్లపూడి - గజ్జరం) బీ మారిశెట్టి వెంకన్న ( కొవ్వూరు - అరికిరేవుల) ముగ్గురు లబ్ధిదారులకు ప్రస్తుతం అందుతున్న రూ.6 వేల దివ్యాంగుల పింఛన్లను రూ.15 వేల ఆరోగ్య పింఛన్లుగా పెంచుతూ %ాజు-ా% నుండి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు అలజింగి అరుణ, పెంట మధురిమ, మారిశెట్టి వెంకన్న లకి రూ.15 వేలు ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల ను జూలై 2025 నుండి అమలు చేసి, ఆగస్టు 2025 నుండి చెల్లింపులు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు.

# సమాచార హక్కు చట్టం 2005 పై సహకార శాఖ ఉద్యోగులకి అవగాహన కార్యక్రమం
## జిల్లా సహకార అధికారి - ఎమ్ వెంకట రమణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




సహకార సంస్థలు ప్రజలకు అత్యంత దగ్గరగా పనిచేసే శక్తివంతమైన సంస్థలని, సమాచారం హక్కు చట్టం (2005) అమలులో సహకార శాఖ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తూర్పు గోదావరి జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ తెలిపారు. బుధవారం ఆర్యాపురం అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ సమావేశ మందిరంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహకార అధికారి ఎమ్. వెంకటరమణ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005 కి చెందిన దరఖాస్తుల స్వీకరణ (సెక్షన్ 6) లోబడి ఉంటుందన్నారు. సమయానికి సమాధానం ఇవ్వాల్సిన గడువు (సెక్షన్ 7), అప్పీల్ ప్రక్రియ (సెక్షన్ 19) తదితర అంశాలపై ప్రజా సమాచార అధికారులు (పి ఐ ఓ లు) పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారాన్ని ఆలస్యం చేయడం, ఇవ్వకపోవడం వంటి సందర్భాల్లో జరిమానా విధించే అవకాశం ఉండడంతో పాటు, సెక్షన్ 20 కింద క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని వివరించారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం. జగన్నాథరెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టాన్ని సమగ్రంగా అర్థం చేసుకొని ప్రజలకు పారదర్శకంగా, సమయాను కూలంగా సమాచారం అందించేందుకు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలన్నారు. విభాగ సహకార అధికారి ఎం. కనకదుర్గారెడ్డి మాటా డుతూ, సెక్షన్ 8 ప్రకారం దేశ భద్రత, వ్యూహాత్మక సంబంధాలు, వ్యాపార రహస్యాలు, వ్యక్తిగత గోప్యతపై సంబంధించిన సమాచారం పౌరులకు ఇవ్వకూడ దన్నారు. ఈ చట్టంలో మినహాయింపులు ఉన్నాయని వివరించారు. రామదాస్ సహకార శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సెక్షన్ 20 ప్రకారం సమాచారం ఆలస్యమైతే ప్రతి రోజు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు. అలాగే, విభాగం 24 ప్రకారం ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ ), ఆర్ ఏ డబ్ల్యు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ( డి ఆర్ ఐ ), సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ వంటి సంస్థలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావని తెలిపారు. అయితే అవినీతి లేదా మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాలపై సమాచారం కోరితే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుంచి సహకార సంస్థల్లో పనిచేస్తున్న ప్రజా సమాచార అధికారులు (పి ఐ ఓ లు), అప్పీల్ అధికారులు, ఇతర సహాయ సిబ్బంది. పాల్గొన్నారు.

# నిత్యావసరాల ధరలపై పటిష్ట పర్యవేక్షణ కీలకం..
## రైతు బజార్లు, హెూల్ సేల్, రిటైల్ షాపులలో తనిఖీలతో గట్టి నిఘా ఉంచండి..
## జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



వినియోగదారుల ప్రయోజనాలకు భరోసా కల్పించేలా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడకుండా గట్టి నిఘా ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధ్యక్షతన జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులతో పాటు వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కూరగాయల ధరల్లో వ్యత్యాసాలు, నగరంలోని . హెూల్సేల్ కూరగాయల మార్కెట్, కాళేశ్వరరావు రిటైల్ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా విజయవాడ రైతుబజార్లలో నిర్ణయించిన ధరలు, బియ్యం, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర సరుకుల ధరల్లో మార్పుల పై సమావేశంలో చర్చించారు. సమావేశంలో డీఎస్వో ఎ.పాపారావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి బి. రాజాబాబు, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రైసు మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు

## వైసిపి రాష్ట్ర కార్యదర్శి గురు మోహన్ కి అభినందనలు తెలియజేసిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైయస్ఆర్ సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింగసాని గురు మోహన్ ని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు బద్వేలు లో ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి మంచి భవిష్యత్ ఉంటుందని అందుకు నిదర్శనం సింగసాని గురు మోహన్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల వైస్ ప్రెసిడెంట్ చెన్ను రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, బండి వెంకటసుబ్బయ్య, సూరె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు-అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకము తో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోం దని తెలియజేశారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీ దేవిని దర్శించుకున్న మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ సిద్ధ లింగేశ్వర చౌడేశ్వరీ దేవి తొగట వీర క్షత్రియుల కుల దేవత ను గురువారం పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి మా రెడ్డి లతారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, ఆమెకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రవీణ్ స్వామి ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె తొగట వీర క్షత్రియుల కులదేవతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి దయవలన సకాలంలో వర్షాలు కురిసి నియోజకవర్గ ప్రజలు పాడిపంటల తో, సుఖ సంతోషాలతో ఉండాలని చౌడేశ్వరి దేవిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, ఆక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి. వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మినీ సెక్రటేరియట్ లో గురువారం పులివెందుల డివిజనల్ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తారంగా ముందుకు తీసుకు వెళ్లడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామస్థాయి సిబ్బందికి ఏఈఓ, వి ఏ ఏ, వీహెచ్ఏ, ఎంపీఈవో, లు అందరూ కలిసి ప్రకృతి వ్యవసాయం విస్తృతం గా ముందుకు తీసుకెళ్లడానికి ఏ విధంగా వారిని ప్రభావితం చేయాలన్న విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది.అనంతరం హార్టికల్చర్ ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అరటి,చీని పంట లు,ఈ డివిజన్ లో ఎక్కువ ఉన్నవి కాబట్టి వాటికి సమస్తృతంగా పోషకాలు అందించే విధానం తెలి యజేశారు. అదేవిధంగా ఏకపంట అనే విధానాన్ని స్వస్తి పలికి పలుపంటల విధానాన్ని ఎంచుకోవాల న్నారు. పలు పంటల విధానం వల్ల రైతుకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు . చెట్లు చనిపోకుండా ఉండాలి అంటే అదేవిధంగా పండ్ల మొక్కల మధ్య నవధాన్యాలు వేసి వాటిని వల్ల భూమికి కర్బన శాతం పెరిగి కావాల్సిన పోషకాలని మొక్కలు బాగా వచ్చి దిగుబడి పెంచి మంచి పంటలు తీసుకోవచ్చని అన్నారు.రసాయన ఎరువుల భారం తగ్గి పెట్టుబడిని తగ్గించుకుని రైతు ఆరోగ్యమైన ఆహారాన్ని సమాజానికి మంచి ఆహా రాన్ని ఇస్తారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమం లో పులివెందుల మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి,వేముల వ్యవసాయ అధికారి ఓబులేసు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది.యన్ యాప్ ఏ.శ్రీనాథ్ రెడ్డి , భాస్కర్ రెడ్డి,ప్రతాప్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆదర్శ రైతులు పాల్గొనడం జరిగింది.

## అధికారుల నిర్లక్ష్యం అవస్థల్లో ప్రజలు రోడ్డు విస్తరణలో భాగంగా ప్రమాదాలు.






ప్రజాభూమి పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు. నాణ్యతలేని సిమెంట్ రోడ్డు పనులు భాగంగా ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం అవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న రోడ్డు విస్తరణలో పర్యవేక్షణ లేని ఆర్ అండ్ బి అధికారులు. వర్షాలు పడితే ప్రజల అవస్థలు అంతా ఇంతా కాదు పోరుమామిళ్ల పట్టణంలో సాయిబాబా గుడి వద్ద వరద నీరులో నిలిచిపోయిన వాహనాలు ట్రాఫిక్ జాబ్ అవడంతో అవస్థలు పడుతున్న ప్రజలు పోరుమామిళ్ల పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద నీరు నిలిచిపోవడంతో ట్రూ వీలర్ వాహనదారులు నిరంతరం ప్రమాదాలకు గురవుతున్నారు.అవేవీ పట్టనట్టు చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు.ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా మాకు ఇదేంటి కర్మరా బాబు అంటున్నా స్థానిక ప్రజలు.

## పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఏర్పాటు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



మండలంలోని పంచాయితీ కార్యదర్శులు తమ నూతన కార్యవర్గాన్ని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా రంగసముద్రం కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పోరుమామిళ్ల కార్యదర్శి ఆర్ సి ఓబులేసు లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా రవీంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా సరిత, వెంకట సురేంద్ర, కార్యదర్శులుగా హరికృష్ణ, సంజీవరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి అభినందించారు. పంచాయతీ కార్యదర్శుల విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యవర్గం పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు. మండలములోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రైతుల బాధలు పట్టని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేముల



కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రం లోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి రైతుల బాధలు ఏ మాత్రం పట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. మిర్చి, పొగాకు, మామిడి, చీనీ, పసుపు ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు, అసలు కొనేవారు లేరు, పంటల బీమా ప్రీమియం పెంచారు. పంటల బీమా పథకం అమలు కావడం లేదు, ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదు, యూరియా కొరత తీవ్రంగా ఉంది. కాంప్లెస్ ఎరువుల ధరలు అమాంతంగా పెరిగాయి. అన్న దాత సుఖీ భవ పథకం కింద ప్రతి ఏటా ప్రతి రైతుకూ రూ. 20,000 ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయి. అధికారంలోకి వచ్చి 14 నెలలయింది, ఇప్పటివరకు 20 పైసల సాయం కూడా చేయలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు గత సెప్టెంబర్ నెలలో రూ. 989 కోట్లు, డిసెంబర్ లో రూ. 1121 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. 10 రోజుల్లో ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయాలి. కానీ 9 నెలలైనా కూటమి ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయలేదని విమర్శించారు. పెండింగ్ బకాయిలతో సహా అన్న దాత సుఖీ భవ పథకం నిధులు వెంటనే విడుదల చేయాలని , పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే తగ్గించి యూరియా కొరత లేకుండా చూడాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 వ ఆర్థిక సంఘం నిధుల ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తులసిరెడ్డి పేర్కొన్నారు.

## రైతులు కూటమి ప్రభుత్వం లోనే దళారుల చేతిలో మోసపోయారు

### దళారీ వ్యవస్థను నిర్మూలించిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం మాజీ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వంలోనే దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని, దళారీ వ్యవస్థను నిర్మూలించి న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని, కూటమి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైకాపా నాయకులు చంద్రమౌళి, బాల అశ్వర్థ రెడ్డి, కనక, నాగరాజు, లక్ష్మీనారాయణ రెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, భాస్కర్ రెడ్డి లు అన్నారు. గురువారం పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో వారు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ టైములో కూడా దలారి వ్యవస్థ లేకుండా రైతుల ఖాతాలలో కోట్లాది రూపాయలు వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. దలారి వ్యవస్థతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పులివెందులలోనే కోట్ల రూపా యలు వెచ్చించి కోల్డ్ స్టోరేజ్ కట్టించడం జరిగింద న్నారు. ఒక ఐఏఎస్ అధికారిని నియమించి రైతు లు దగా పడుతున్నారని రైతులతో వ్యాపారస్తుల తో అనేకమార్లు చర్చలు జరిపి సూటు ఉండటం వలన రైతులు నష్టపోతున్నారని సూటు లేని వ్యవస్థ మార్కెట్ కు తీర్చుకొచ్చిన గొప్ప నాయకు లు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లు అన్నారు. దాదాపు 5 కోట్ల రూపాయలు వెచ్చించి మార్కెట్ యార్డులో చీనీ కాయల గోడౌన్లు నిర్మించడం జరిగిందన్నారు. ఒకప్పుడు అరటి ధరలు తగ్గాయి అంటే కమిషన్లు తీసుకొని దళారులతో కుమ్మక్కయ్యారని అన్న మీరు ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చాక చీని కాయల ధరలు ఎందుకు తగ్గాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 50,000 60,000 పలికిన చీనీ కాయలు, కూటమి ప్రభుత్వం వచ్చాక 20000, 15000, 10000, ఎందుకు పోతున్నాయని మీరేమైనా కమిషన్లు తీసుకుంటున్నారా అని వారన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పైడిపల్లి డ్యాం, చిత్రావతి డ్యాం కు నీళ్లు తెప్పించిన అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాదా అని వారు ప్రశ్నించారు. తన తండ్రి నడిచిన బాటలోనే ఆయన నడిచి పెండింగ్లో ఉన్న కాలువలను పూర్తి చేసి ఈరోజు కాలువలలో నీళ్లు పారుతున్నాయి అంటే అది ఎవరి పుణ్యమో ఇప్పుడు మీకు అర్థం కాలేదా అని వారు ప్రశ్నించా రు. పులివెందుల మండలం ఎర్రబల్లె చెరువు, వేముల మండలంలో నాయిని చెరువు,భూమయ్య గారి పల్లె చెరువుకు నీళ్లు అందక బోర్లలో నీళ్లు అడుగంటి నాయని అది మీకు కనిపించలేదని వారి ప్రశ్నించారు. మీకు రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే మీ నాయకులతో మాట్లాడి రేటు ఎందుకు తగ్గాయో కనుక్కొని వారికి ప్రభుత్వము నుండి న్యాయం జరిగేలా చూడాలన్నారు.చిత్తశుద్ధితో మా నాయకులు ఇచ్చిన పదవికి ఎక్కడే గాని మచ్చ లేకుండా, అవినీతి జరపకుండా అదే చిత్త శుద్ధ శుద్ధితో పని చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటినా కూడా చీని ధరలు ఎందుకు తగ్గు ముఖం పట్టాయో తెలుసుకో వాల్సిన అవసరం మీకు లేదా అన్నారు. బాంబే, చత్తీస్గడ్ ఏమి రేటు ఉన్నాయో కనుక్కొని బోర్డు వేసేవారమన్నారు. కోవిడ్ టైములో ఎలాంటి అవినీతి జరగకుండా రైతుల ఖాతాలలో కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. లింగాల మండలంలో అరటి చెట్లు పడిపోతే రైతు లను కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఆదుకోలేద న్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు కోట్ల రూపాయలు వెట్టించడం జరిగిందన్నారు. ఇకనైనా కూటమి నాయకులు రైతుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు హితవు పలికారు.

## మత్తు పదార్థాలు మానవాళి మనుగడ కి పెను ప్రమాదం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి

### మత్తు రహిత భారతావని నిర్మిద్దాం

### డ్రగ్స్ వాడకం అవయవాల పై ప్రభావం డాక్టర్ శరణ్య

ప్రజాభూమి, పులివెందుల





మత్తు పదార్థాల వాడకం మానవాళి మనుగడకి పెను ప్రమాదం గా ఈ డ్రగ్స్ పెనుభూతంలా వెంటాడుతున్నాయని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ పై స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన విద్యా ర్థిని లకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ప్రజా జీవన శైలి లో ఎన్నో మార్పులు చేరువయ్యాయని, అందులో మంచి కంటే చెడు ప్రభావం ఎక్కువ అవుతోంది అని అందులో గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు మానవాళిని పెనుభూతం లా వెంటాడుతూ ఉన్నాయని, వీటిని ఎక్కడికక్కడ అరికట్టాలి అంటే ప్రజా సహకారం తప్పనిసరి అని ప్రజల సహకారం తో మత్తు పదా ర్థాలు నివారణ సులువు అవుతుంది అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు,సీఐ చెన్నారెడ్డి, డాక్టర్ శరణ్య,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య మాట్లాడుతూ ధూమపాణం, మద్యపానం, గంజాయి, కోకైన్ లాంటి మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలు మోతాదు కి మించి వాడకంతో జ్ఞాపక శక్తి తగ్గడం, అనారోగ్యానికి గురి కావడం,అవయవాలు దెబ్బ తినడం లాంటి సంఘటనలతో కుటుంబం లో ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినడం తో పాటు సమాజం లో కోల్పోతున్న గౌరవం తదితర విషయాలు క్షుణ్ణం గా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివా సులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను అరికట్టే బృహత్కార్యం లో విద్యార్థుల పాత్ర కీలకం కావున విద్యార్థులు ప్రచార రథాలు గా వ్యవహరించి మత్తు రహిత సమాజమే ధ్యేయంగా, బాధ్యతగా ఉండా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణ చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ,అనిత ఈగల్ క్లబ్ కో ఆర్డినేటర్ లు అనిత, షీలా అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణ పనులను చేపట్టిన కూటమి ప్రభుత్వం

### - రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి కాల్వల్లో పూడికతీత పనులు, జలాశయాల్లో గుర్రపు డెక్క తొలగింపు వంటి పనులను శరవేగంగా పూర్తి చేసి సాగు నీటి ప్రవాహానికి ఏ అడ్డంకి లేకుండా చేసిందని కూటమి ప్రభుత్వం తెలిపారు. గతంలో గేట్లు దెబ్బతిని జలాశయాలలో నీరు వృధాగా పోయేదనీ ప్రాజెక్టుల నిర్వహణతో కూటమి ప్రభుత్వం జలవనరులను సమర్థవంతంగా నిలువ చేసిందని రైతులు 365 రోజుల్లో 3 పంటలు పండించాలని ఏ పంట కూడా తుఫాను బారీన పడకూడదు అంటే ముందుగానే సాగు నీరు ఇవ్వాలి ఇదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం అని, రైతులకు అండగా ఉండేందుకు వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

### షిరిడి సాయిబాబా సేవా సమితి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని చేనేత కళాకారుడు, ప్రముఖ డిజైన్ కళాకారుడు జుజారు నాగరాజు జాతీయ అవార్డు ప్రకటించిన సందర్భంగా పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో జూజారు నాగరాజు దంపతులను శిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు వీరనారాయణ ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి కార్యదర్శి రామలింగయ్య ఉప కార్యదర్శి నాయుడు కోశాధికారి సూర్యనారాయణ , డైరెక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, జూజారు నాగరాజు,జాతీయ అవార్డు పొందడం దేశానికి,రాష్ట్రానికి, జిల్లాకు, ధర్మవరంకు ఎనలేని కీర్తి ప్రతిష్టలను తేవడం ఎంతో శుభ సూచకమని తెలిపారు. ముమ్ముందు మరిన్ని అవార్డులు పొందాలని వారు తెలిపారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు తక్షణమే ఆపండి

### జిల్లాలో బలవంతపు భూసేకరణ ఆపాలి

ప్రజా భూమికడప

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని తక్షణమే ఆపకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మనోహర్ అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెరవేసే టైం ఆఫ్ డే టార్ఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణమని తీవ్రంగా విమర్శించారు.



ప్రజాభూమి



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి శ్రీమతి వసంత లక్ష్మి మార్కాపురం పట్టణం మరియు మార్కాపురం మండలంలో గతంల అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స తీసుకొని కోలుకున్న వారికి స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లిసీఎం.సహాయనిది చెక్కులు అందజేశారు. సీఎం సహాయనిది చెక్కులు పొందిన వారిలో.మార్కాపురం మండలం1. విప్పర్ల కొండలరావు (పెద్ద యాచవరం) కి 1,75,000 రూపాయలు. 2. రావి చిన్నక్క (రాయవరం)కి 30,786 రూపాయలుమార్కాపురం టౌన్1.నూనె వెంకట రెడ్డికి 1,40,600 రూపాయలు.2. మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డికి 26,084 రూపాయలు.3. మాలేపాటి గురవయ్యకి 79,000రూపాయలు4 డొక్కాభవ్యకి 45,000 రూపాయలు.5. సయ్యద్ హిదయతుల్లా కి 37,000 రూపాయలు. మొత్తం :- 5,34,375 రూపాయలు బాధితులకు అందజేశారు.

## మార్కాపురం మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా శుక్రవారం శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ఈ ఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్, నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ,శ్రావణి చారిటబుల్ ట్రస్ట్,వారు ఈ ఫోన్ నెంబర్.08596 222550 సంప్రదించాలని కోరారు

## స్ఫూర్తి వెల్ఫేర్ నందు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల జన్మదిన వేడుకలు.



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణం లోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల పాఠశాల నందు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు బొంతల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం న మానసిక వికలాంగుల పిల్లలకు పలకలు, బలపాలు మరియు ,బిస్కెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు..ఈ సందర్భంగా బొంతల కృష్ణ కుమారుడు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మా నాన్న పుట్టినరోజు సందర్భంగా ఇలా మానసిక వికలాంగుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు..ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు..అనంతరం ప్రిన్సిపాల్ రెహనా భానుమాట్లాడుతూ ఎంతో సహృదయం కలిగిన బొంతల కృష్ణ జన్మదిన వేడుకలు ఇటువంటి పిల్లల మధ్యలో జరుపుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు..ఈ కార్యక్రమంలో బొంతల కృష్ణ కుమారుడు బొంతల దినేష్ కుమార్, కొనగండ్ల వెంకటసుబ్బయ్య, గోలంట్ల శ్రీధర్,రజక విద్యా సేవ సంఘం ఏపీ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్,పొట్టి గురునాదం,పలువురు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు..

## శివారు ప్రాంతాలను తనిఖీలు చేపట్టిన పట్టణ సి ఐ సుబ్బారావు



ప్రజభూమి మార్కాపురం

మార్కాపురం నేరాలు నియంత్రించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పట్టణంలోని జగనన్న కాలనీలో నిర్మించి ఉన్న కాళీ ఇండ్లను పట్టణ సిఐ సుబ్బారావు మరియు సిబ్బంది కలిసి తనిఖీలు చేశాము, కాళీ ప్రదేశంలో ఎవరైనా సమాజానికి హాని కలిగించే విధంగా ప్రయత్నించిన, సంఘ విద్రోహ చర్యల్లో పాల్గొన్న చట్టరీత్యా చర్యలు తీసుకుంటాము అని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు.

## చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడతాం: మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి..!



ప్రజాభూమి ,చంద్రగిరి:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి గురువారం చేరుకున్న, ఆయన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీని పరామర్శించి, ధైర్యం చెప్పారు. లిక్కర్ స్కాం కేసులో అక్రమంగా చెవిరెడ్డి ని అరెస్టు చేసి జైలులో బంధించడాన్ని ఆయన తప్పుబట్టారు. చెవిరెడ్డి, మిథున్‌రెడ్డి వంటి వ్యక్తులను, జగనన్నకు దూరం చేయాలని కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ తప్పుడు కేసుల్లో ఇరికించడం దుర్మార్గమన్నారు. పాతికేళ్ల తరువాత టీడీపీ గెలిచిన చంద్రగిరినియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేసుకునేందుకు, చెవిరెడ్డితో పాటు ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై కూడా అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నారన్నారు. ప్రజలకు అవకాశం వచ్చినపుడు, కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని, అందరూ జగనన్న వైపు నిలబడే రోజు వస్తుందన్నారు. అప్పటి వరకు తప్పుడు కేసులతో ఇబ్బందులు పడక తప్పదన్నారు. చెవిరెడ్డి కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు.

## సిపిఐ నూతన కమిటీని అభినందించిన..ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

సిపిఐ నూతన కమిటీని ఏపీ ఎస్ ఎఫ్ అభినందన సభలో వారు పట్టణంలోని పద్మావతి డిగ్రీ కళాశాలలో సభలో ఏర్పాటులో తమ సంతోషాన్ని వ ం చ ు క ు న్నా ర ు. అనంతరంపట్టణంలో ఏపీ ఎస్ ఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శిగా రెండవసారి మధు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని,సిపిఐ పట్టణ కార్యదర్శిగా రెండవసారి పూల శెట్టి రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ సిపిఐ నియోజకవర్గ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనందున సిపిఐ నాయకులకు ఏపీ ఎస్ఎస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం లో వారందరినీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ చేనేత గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీనివాసులు,ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి దినేష్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు.!

### -మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, రూ.66 లక్షలు విరాళం..



ప్రజాభూమి,చంద్రగిరి:(తిరుమల):

హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు.హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న “ఆనంద నిలయం” అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు.తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వర స్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్ లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సీ.హెచ్. వెంకయ్య చౌదరి అందజేశారు.ఈ మేరకు భాస్కర్ రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించి ఈ సత్కార్యానికి కృషి చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు.

## పరిశుభ్రమైన, ఆరోగ్యకర తిరుపతి సాధనే లక్ష్యం. - కమిషనర్ ఎన్.మౌర్య..!

### చెత్త నిర్వహణపై నగరపాలక సంస్థ తో ఐ.టి.సి. తరపున ఒప్పందం చేసుకున్న ఏ.జి.ఎస్. ప్రతినిధులు



ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి):

పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన తిరుపతి సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని ప్రతి ఇంటి వద్ద చెత్త వేరు చేసి ఇవ్వడంపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఐ.టి.సి. తరపున అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ (ఏ.జి.ఎస్.) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం కమిషనర్ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా చేసి ఇస్తే కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఐ.టి.సి. వారి సహకారంతో అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. వ్యర్థాలను విభజన చేసేలా ప్రజలను ప్రోత్సహించి, ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన తిరుపతిని సాధించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని అన్నారు. అలాగే రీసైక్లింగ్ చేయడం, హోమ్ కంపోస్ట్ చేయడం వంటి వాటిపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఐ.టి.సి. కంపెనీ వారి సి.ఎస్.ఆర్. ప్రాజెక్ట్ కింద ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కావున నగర ప్రజలు ఏ.జి.ఎస్. ప్రతినిధులకు సహకరించాలని కోరారు. అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ మూర్తి తో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏజీఎస్ ప్రాంతీయ సమన్వయకర్త కుమారి పాల్గొన్నారు.

## తలకోనకు18కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం ..!- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్ర అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రయత్నం సఫలం

### - తక్షణమే రూ.2కోట్ల నిధులు విడుదల..
### - పులివర్తి నానికికృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటి..



ప్రజాభూమి ,చంద్రగిరి:

యర్రావారిపాళ్యం: ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు పరిచయం అక్కరలేని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతం తలకోన. ఉమ్మడి జిల్లాతో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఎత్తైన జలపాతం, సిద్దేశ్వర స్వామి ఆలయం, పచ్చనైన అటవీ సౌందర్యం ఇక్కడి ప్రత్యేకత. గత 4దశాబ్ధాలుగా చిత్ర పరిశ్రమకు ఈ ప్రాంతం సుపరిచితమే. తలకోన అభివృద్ధికి స్థానికి ఎమ్మెల్యే పులివర్తి నానిసంకల్పించారు. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తలకోన పర్యాటక అభివృద్ధి, ఆలయ అభివృద్ధి ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లారు. అటు టిటిడిలో తలకోన ఆలయ అభివృద్ధికి కావలసిన సదుపాయాలను, ప్రత్యేకతను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు వివరించి ప్రతిపాదించారు. అక్కడి నుంచి సానుకూలత రావడంతో తలకోన అభివృద్ధికి మహర్దశ చేకూరడానికి అడుగులు పడ్డాయి. కాగా రూ.18కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంగా గురువారం టిడిపి మండల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. మంజూరైన రూ.18కోట్లకు గానూ తొలి విడతగా రూ.2కోట్లు విడుదల చేసినట్లు వారు వివరించారు. ఆలయ అభివృద్ధితో పాటుగా జలపాతం, పరిసర ప్రాంతాల్లో భక్తులకు, పర్యాటకులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం సఫలమైందని పేర్కొన్నారు. తలకోన అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. పనులు వేగవంతంగా చేపట్టి తలకోనకు మహర్దశ తీసుకొస్తామని తెలియజేశారు. మీడియా సమావేశంలో తలకోన ఆలయ బోర్డు ఛైర్మన్ సోమనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, నిరంజన్, మహిళా అధ్యక్షురాలు కొమ్మక లక్ష్మిదేవి, బాలకృష్ణమ నాయుడు, రాజన్న, సిరివేలు రఘు, సిరివేలు రమేష్, హరిచంద్ర, మురళి, కేశవులు నాయుడు, సిద్ధారెడ్డి, గుర్రప్పనాయుడు, చిట్టిబాబునాయుడు, కృష్ణయ్య, నాగరాజ, చిన్నపరెడ్డి, గోపీ పాల్గొన్నారు.

## ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు

### -ఫారం 6, 7, 8 పై ప్రజలకు అవగాహన కల్పించండి
### -రాజకీయ పార్టీల సమావేశంలో జెసి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఓటర్లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అనుకూలంగా ఉండే విధంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాజకీయ పార్టీలు సూచనలు చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. ఓటర్ల జాబితా సవరణ, నూతన ఓటర్ల నమోదు తదితర అంశాలపై గురువారం రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో 1300 ఓటర్ల పోలింగ్ కేంద్రాలను విభజించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు నమోదుకు ఫారం-6, ఓటు తొలగింపుకు ఫారం -7, సవరణలకు ఫారం- 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు . అదే విధంగా రాజకీయ నేతలకు సంబంధించిన విద్యా సంస్థల్లో పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆటోనగర్ వాసుల కోసం ఆర్టీఓ, బాలికల గురుకుల పాఠశాలలో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు వివిధ పార్టీ నాయకులు సూచించారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ ఆధార్ అనుసంధాలపై రాజకీయ పార్టీల నాయకులు అంగీకరించారు. దీంతో పాటు జెసి ఫారం 6, 7, 8 పై రాజకీయ పార్టీ నాయకులకు సమగ్రంగా వివరించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్, లేపాక్షి తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, చిలమత్తూరు తహసీల్దార్ నటరాజ్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల ఆర్.ఐ. అమరేంద్ర, రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నరసమ్మ అరుదైన గౌరవం-గొట్లూరు గ్రామానికి, ధర్మవరం నియోజకవర్గానికి గర్వకారణం

### మంత్రి సత్య కుమార్ యాదవ్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఈ ఏడాది 2025, ఆగస్ట్ 15న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరగనున్న స్వాతంత్ర దినోత్సవ జాతీయ వేడుకలలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది.ఈ ముగ్గురిలో ఒకరుగా, సత్యసాయి జిల్లా %-% ధర్మవరం నియోజకవర్గం %-% గొట్లూరు గ్రామ సర్పంచ్ పిట్టా నరసమ్మ ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. గ్రామస్థాయిలో విశేష సేవలు అందించి, గ్రామాభివృద్ధికి నిబద్ధత చూపిన నాయకురాలిగా ఆమెకు కేంద్రం నుండి ప్రత్యేక గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,గురువారం గొట్లూరు గ్రామానికి చేరుకొని నరసమ్మ స్వగృహాన్ని స్వయంగా సందర్శించి, ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, ప్రత్యక్షంగా అభినందనలు తెలిపారు.అలాగే ఆమెను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో ఫోన్ కాల్ మాట్లాడించారు. ఫోన్ కాల్ ల సంభాషణలో మంత్రి సత్య కుమార్ యాదవ్, నరసమ్మ ని ప్రత్యేకంగా అభినందిస్తూ %-%మీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించటం అభినందనీయం. మీ వంటి ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి స్ఫూర్తి కావాలి. ధర్మవరం ప్రజల తరపున గర్వంగా భావిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ,బోయ నాగయ్య, పోతుకుంట రాజు, పవన్ కుమార్ రెడ్డి, జనసేన చిరంజీవి, రామ్మోహన,జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఎక్సైజ్ సిఐ లక్ష్మి దుర్గయ్య ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఒకరిని అరెస్టు చేయడంతో పాటు ద్విచక్ర వాహనం, అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరాలను తెలిపారు. పట్టణ సమీపంలోని పోచనపల్లి వద్ద వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా కర్నాటక రాష్ట్రం టుంకూరు జిల్లా మధుగిరి తాలూకా కొడిగేపల్లి పంచాయితీ తింగళూరు గ్రామానికి చెందిన ప్రభు కుమార్ తన జూపిటర్ ద్విచక్ర వాహనంలో హైవార్డ్స్ విస్కీ 188 టేట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం తరలిస్తుండగా ప్రభు కుమార్ ను అరెస్టు చేసి మద్యంతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా కర్నాటక మద్యం అక్రమ రవాణా కేసులో నలుగురు పాత ముద్దాయిలకు ఒక సంవత్సర కాలానికి రూ.లక్ష సొంత పూచికత్తుపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.